స్థాపితము 1927 [illegible]

# గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 161 :: హైదరాబాద్, మంగళవారము 20 - 6 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

101432

### జులైలో అయూబ్‌ఖాన్ అమెరికా పర్యటన

వాషింగ్టన్, జూన్ 19; పాకిస్తాన్ అధ్యక్షుడు మహ్మద్ అయూబ్ ఖాన్ జులై 11వుండి ఆరుదినాలు (3 రోజులు వాషింగ్టన్‌లో 3రోజులు న్యూయార్కులో) అధికార పూర్వకంగా అమెరికాలో పర్యటించ మన్నట్లు వైట్‌హౌస్ నుండి నేడు ప్రకటించబడింది. [illegible]తో చర్చ లకు భారత ప్రధాని శ్రీ నెహ్రూ వాషింగ్టన్ రావడం విషయం కూడా చర్చించబడింది కాని తేదీ నిర్ణయం జరుగలేదని కూడా వైట్ హౌస్ ప్రతినిధి చెప్పాడు. వాషింగ్టన్ రావడానికి నెహ్రూ అంగీకరిం చారా అన్న ప్రశ్న కాతడు "లేదు, చర్చలు జరిగాయి" అన్నాడు.

### జూరిచ్ చర్చల్లో కుదిరిన అంగీకారాంశాలు

జూరిచ్, జూన్ 19

లావోస్ నాయకత్రయం నేడు తమ ప్రతిపాదనలన్నిటిని ఏర్పాటు చేయగా ఆ సంఘం తొమ్మిది అంశాలపై మిశ్రమ ప్రభుత్వ నిర్మాణాన్ని గూర్చి అంగీకారానికి వచ్చింది. పై అంశాలను రేపు నాయక త్రయం పరిశీలిస్తుంది. అంగీకృతాంశాల సారాంశ మిది: రాజ్యాంగం మూడా ప్రజాస్వామ్య సూత్రాల ప్రకారం [illegible] తానుసుణంగా పర్యవేక్షణ స్వతంత్ర లావోస్ ప్రభుత్వం అన్ని దేశాలతో సంబంధాలుంచుకొని అన్ని రాజ్యాల నుండి నిష్పక్షపాతమైన సహాయాన్ని నేరుగా పొందుతూ రాజు కావించిన అంతర్జాతీయ ఒప్పందాన్ని మన్నిస్తుంది.

# కాంగ్రెసువర్గాల్లో ఐక్యతకై శపథం పూనాలని నాయకుల విజ్ఞప్తి

## నాగార్జున సాగర్‌కు సిమెంటు సరఫరా

### రాష్ట్రంలో రెండు ఫ్యాక్టరీలు మూతపడినందున తీవ్ర పరిస్థితులేర్పడినాయని చీఫ్ ఇంజనీర్ వెల్లడి

హైదరాబాద్, జూన్ 19

బొగ్గుకొరతవల్ల మాచెర్ల సిమెంటు ఫ్యాక్టరీ, మెషినరీ మరమ్మతుకొరకు ఆంధ్ర సిమెంటు ఫ్యాక్టరీ తాత్కాలికంగా మూయబడినందున నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సిమెంటు సరఫరాలో తీవ్రపరిస్థితులేర్పడినాయి. గతశనివారం నాగార్జునసాగర్ కంట్రోలు బోర్డుసమావేశమైనప్పుడుడాంచీఫ్ ఇంజనీరుఈవిషయాన్ని తెల్యజేసిరి

ఈ సువత్సరం రెండవ మూడు నెలలకు నాగార్జున సాగర్ డామ్‌నకు 87,000 వేల టన్నుల సిమెంటు అవసరముండగా ఏప్రిల్, మే మాసాలలో 17,000 వేలటన్నులు మాత్రమే సరఫరా చేయబడిందనీ, కనుకనే పరిస్థితి విషమించిందని చీఫ్ ఇంజనీర్ కంట్రోల్ బోర్డుకు తెలియజేశాడట.

చీఫ్ ఇంజనీర్ చెప్పిన ప్రకారము ప్రాజెక్టుకై రోజూ 500 టన్నులు అవసరము. మాచెర్ల ఫ్యాక్టరీ 250 టన్నులు సరఫరాచేస్తే మిగతా సిమెంటు తాడేపల్లి కృష్ణా సిమెంటు వర్క్సు మండీ, విజయవాడ ఆంధ్రా సిమెంటు ఫ్యాక్టరీ మండి సరఫరా అయ్యేది. ప్రస్తుతం నిలవయున్న సిమెంటుతో పనులు కొనసాగింపబడుచున్నవి. పైరెండు ఫ్యాక్టరీలు త్వరలో పని ప్రారంభించకున్న ప్రస్తుతమున్నస్టాకులుకూడఅయిపోతాయి.

మాచెర్ల ఫ్యాక్టరీ బొగ్గుకొరతవల్ల మూతపడిందనీ, కమక దానికి బొగ్గు సరఫరా క్రమముగా జరుగాలనీ కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం నచ్చజెప్పాలని కంట్రోల్ బోర్డు కోరింది.

ప్రస్తుతం ఉక్కుకొరత లేకున్నా పేపర్‌స్టాక్, పెట్రోల్‌కిడ్డి కవసరమగు ఉక్కును భవిష్యత్తులో డాంనిర్మాణం కుంటుపడనీయకుండా త్వరలోనే ఉత్పత్తి చేయాలని బోర్డు అభిప్రాయపడింది. కనుకనే కేంద్రంతో అన్ని విషయాలను చర్చించుటకు ఒక అధికారిని పంపాలని సూచించబడింది.

ఎడమ కాలువల చీఫ్ ఇంజనీర్ ఎడమకాలువపై రు. 50 లక్షలవ్యయముతో హెడ్ రెగ్యులేటరును నిర్మించుమకు సమర్పించినఅంచనాను బోర్డు ఆమోదించుటే గాక ఎడమ, కుడి కాల్వల పనిని పరిశీలించింది. కుడి కాల్వ త్రవ్వకాలు 50 మైళ్ళవరకు, ఎడమ కాలువ త్రవ్వకాలు 40 మైళ్ళ వరకు దాదాపు పూర్తికావచ్చినవి. రెండు కాల్వలకు అవసరమగు సిబ్బంది గృహాలు కూడ నిర్మింపబడినవి. ఎడమ కుడి మ కాల్వల కవసరమగు యంత్రపరికరాలను కొనుటకు కేంద్ర ప్రభుత్వం యీమధ్యే రు. 50 లక్షలు మంజూరు చేసింది. యంత్రములను కొను ప్రయత్నాలు కూడ జరుగుచున్నవి.

డాం, ఎడమ, కుడికాల్వలపై 1961 మార్చి ఆఖరి వరకు రు. 89,16,41,666 ఖర్చుచేయబడినవి. ఈ ప్రాజెక్టుకయి మొత్తము అంచనా గు 91,11,54,000. పైమూడు పనులకు 1961-62లో 9 కోట్లు కేటాయించబడినవి. ఇతరపనుల కేటాయింపులో రు 93,17,304 ఖర్చుచేయబడినవి.

బడ్జెటు కేటాయింపు యీ సంవత్సరం8కోట్లే అయినా ప్రణాళికమాత్రం 10కోట్లకుంది అందుడాంకు 6కోట్లు, కాల్వలకు 4కోట్లు వెచ్చించబడుతాయి.

కుడి కాల్వ ప్రాంత వ్యవసాయ పరిశోధన కేంద్రం అమరావతిలో నెలకొల్పుటకు నిర్ణయమైందనీ, యీ సంవత్సరమే పని ప్రారంభమౌతుందనీ బోర్డుసమావేశంలో వెల్లడించబడింది.

ప్రాజెక్టు రెండవదశ ప్రాంతంలో భూసర్వే కొనసాగించుటకు బోర్డు అంగీకరించింది. డాం రాతి కట్టడమునకు చీఫ్ యింజనీర్ చేసిన ప్రతిపాదనలు కూడ అంగీకరింపబడ్డాయి. రాతి కట్టడానికవసరమగు రాతిని కంట్రాక్టర్లద్వారానాగా ప్రభుత్వమేసరఫరాచేసుకోవాలనిచీఫ్ ఇంజనీరు సూచించాడు

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షతన జరిగిన యీ బోర్డు సమావేశమునకు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ నూకల రామచంద్రారెడ్డి, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు ప్రాజెక్టు అధికారులు హాజరైనారు.

### సెంట్రల్ రైల్వే వివరణ

#### బొగ్గు సరఫరాకు తమ లోపంలేదని ప్రకటన

సింగరేణి కాలరీల నుండి మాచెర్ల సిమెంటు ఫ్యాక్టరీకి బొగ్గు సప్లయి కాక ఆ ఫ్యాక్టరీ మూసివేయబడినందున నాగార్జునసాగర్ ప్రాజెక్టునిర్మాణానికి అంతరాయం ఏర్పడగలదనీ వెల్వడిన వార్తలో సత్యంలేదని సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ సూపరింటెండెంటు నేడొక ప్రకటన చేశారు. ఈ ఫ్యాక్టరీకి నెలకు 33 వాగెన్‌ల బొగ్గు సప్లయికావాల్సి ఉండగా మే నెలలో ఆ 33 వాగెన్లు సప్లయి అయినవని జూన్‌లో 14 వ తేదీవరకు 15 వాగెన్‌లు సప్లయి అయ్యాయనీ మిగిలిన వాగెన్‌లబొగ్గు సప్లయి వ్యవహారం 25 వ తేదీలోగా మంజూరు కాగలదనీ డివిజనల్ సూపరింటెండెంట్ తెలిపారు.

## ప్రజా సేవ వెనుక ఎన్నికలదృష్టి ఉండరాదని

### అఫ్ఘాన్‌జెట్ బాంబర్

#### పెషావర్ విమాన కేంద్రంలో దిగిందట

కరాచి, జూన్ 19

అఫ్ఘానిస్తాన్ విమాన దళానికి చెందిన ఒక తేలికైన జెటుబాంబర్ నిన్న పెషావర్ విమాన కేంద్రంలో దిగిందని అధికార రీత్యా ప్రకటింపబడింది. విమానం రష్యాచే తయారు చేయబడిన ఐఎల్-28 మాదిరిగా యుందట.

ట్రైనింగ్ ఫ్లయిట్‌లోఉన్నఅఫ్ఘాన్ జెట్ విమానం తుఫాను వాతావరణం కారణముగా త్రోవ తప్పి పాకిస్తాన్‌లోని పెషావర్‌లో దిగినదని ఈ విమానాన్ని తిరిగి కాబూల్‌కు పంపవలసినదిగా పాకిస్తాన్ ప్రభుత్వం కోరబడినదని కాబూల్ రేడియో గతరాత్రి ప్రకటించినది.

### కరీంగంజ్‌లో తిరిగి ఆఫీసులుప్రారంభం

కరీంగంజ్, జూన్ 19

కాచార్ జిల్లా సంగ్రామ పరిషత్తు వారు తమ సత్యాగ్రహోద్యమాన్ని విరమించడంతో యీవేళ కరీంగంజ్ సబ్‌డివిజన్‌లోని అన్ని కార్యాలయాలూ పనిచేయడం ప్రారంభించాయి. విద్యాసంస్థలు మాత్రం 22న తెరువబడుతాయి.

సత్యాగ్రహోద్యమం మూలముగా మే 19 నుండి జూన్ 17 వరకూ ఈ సబ్‌డివిజన్‌లో కోర్టులుగాని, కార్యాలయాలుగాని పనిచేయజాలక పోయాయి. (మే 30 నుండి జూన్ 5 వరకు పరిషత్తువారు పికెటింగ్ నిలివేసిన సమయంలో మాత్రము పనిచేశాయి).

### శ్రీ సంజీవరెడ్డి ఉద్బోధ

#### రాష్ట్రపర్యటన ముగించుకొని ఖమ్మంనుండి భువనగిరికి కాంగ్రెసు అధ్యక్షుని ప్రయాణం

ఖమ్మం, జూన్ 19

ప్రదేశ్ కాంగ్రెసులో మునుపు ఉత్పన్నమైన అభిప్రాయ భేదాలపట్ల తన విచారాన్ని వ్యక్తంచేస్తూ రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు యికమీదట విభేదాల్ని రూపుమాపి ఐక్యమత్యముతో పనిచేయడానికి అందరూ శపథం పూనాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ఆగమన సందర్భంగా ఏర్పాటయిన బహిరంగసభలో నేడు రాష్ట్రార్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఆబ్కారి మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్, మాజీమంత్రి శ్రీ జె. వి. నరసింగరావులు కూడా ప్రసంగిస్తూ కాంగ్రెసు వర్గాల్లో ఐక్యతకై విజ్ఞప్తి చేశారు.

పరిపాలనా వికేంద్రీకరణమే ప్రజాస్వామ్యానికి కీలకమని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ఈవేళ ఖమ్మం జిల్లా పరిషత్తు సమర్పించిన సన్మానపత్రానికి జవాబిస్తూ అన్నారు.

ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో 20 దినాల విస్తృతపర్యటన కావించి యీవేళ శ్రీ సంజీవరెడ్డి ఖమ్మంవిచ్చేశారు. రేపాయన ప్రదేశ్ కాంగ్రెసు ద్వితీయ రాజకీయమహాసభల్ని ప్రారంభించడానికి భువనగిరి చేరుతారు.

నేడు ఖమ్మం జిల్లా పరిషత్తువారు శ్రీ సంజీవరెడ్డికి సన్మానపత్రం సమర్పించారు. శ్రీ సంజీవరెడ్డిప్రసంగిస్తూ ప్రజాస్వామ్యంలోని నిజమయిన బలం ప్రజానీకమే నన్నారు. పంచాయత్ రాజ్ పథకం ద్వారా ప్రతి కుగ్రామమూ ప్రభుత్వంలో భాగస్వామ్యాన్ని సాధించుకోగలిగిందన్నారు. దీనితో పాటు ఆర్థిక వృద్ధి కార్యక్రమాల్ని స్వయముగా నిర్వహించుకోనే గురుతర బాధ్యత కూడా సంక్రమించిందనీ సమితులకు, పరిషత్తులకు ఎన్నికయిన సభ్యులు తమ బాధ్యతల్ని నిర్వర్తించకపోతే ప్రజలలో నిరాశానిస్పృహలు కలిగి ప్రజాస్వామ్యానికే ప్రమాదము ఏర్పడగలదని శ్రీ సంజీవరెడ్డి హెచ్చరించారు.

ప్రజల ఓట్లతో ఎన్నికయిన వారు సమితులలో ఉన్నా, పరిషత్తులలో ఉన్నా లేక శాసనసభలలో ఉన్నప్పటికీ ప్రజలతో సాన్నిహిత్యం ఉంచుకోవాలని ఆయన కోరారు. ఎన్నికలప్పుడు మాత్రమే తమ నియోజక వర్గ ప్రజలకు వీరు దర్శనమిచ్చినంత మాత్రాన లాభముండదని ఆయన అన్నారు.

సంకుచిత దృక్పథాన్ని, ఆశ్రితపక్షపాతాన్ని వర్జించాల్సిందిగా శ్రీ సంజీవరెడ్డి పంచాయత్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు

#### బహిరంగ సభ

శ్రీ సంజీవరెడ్డి ఖమ్మంలో ఒక బహిరంగ సభలో కూడా ప్రసంగిస్తూ ప్రతివారికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించడము ద్వారా ప్రజాస్వామిక సామ్యవాద స్థాపన కాంగ్రెసు తన లక్ష్యంగా పెట్టుకున్నదని పేర్కొన్నారు. భారతదేశము వంటి విశాల దేశానికి ప్రజాస్వామిక సామ్యవాదమే తగినదనీ యీ లక్ష్యంతోనే దేశప్రగతి మానవ సంపద్వనరులు అమలు పరచబడుతున్నాయనీ కాంగ్రెసువారు ప్రతివారూ ప్రస్తుతావసరాన్ని గుర్తించి కాంగ్రెసు లక్ష్య సాధనకై కృషి చేస్తారని ఆశిస్తున్నానని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

కాంగ్రెసు వారికి ప్రజా సేవాభావమే ఉండాలిగాని ప్రజా సేవ ద్వారా ఎన్నికల్లో గెల్చి అధికారం సంపాదించుదామన్న తలంపు ఉండరాదని శ్రీ సంజీవరెడ్డి హితవు చెప్పారు. ప్రగతికి, సౌఖ్యమయ వ్యవస్థకు దారితీయగల ఒకేఒక సంస్థ కాంగ్రెసు అని కార్యకర్తలు తమ కృషి ద్వారా నిరూపించాలని శ్రీ సంజీవరెడ్డి ఉద్బోధించారు.

### ఈసారి కార్పొరేషన్ సమావేశం సి' బాడ్‌లో

హైదరాబాద్, జూన్ 19

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం యీ సారి జులై మొదటివారంలో సికింద్రాబాద్ డివిజన్ కార్యాలయంలో జరుగవచ్చునని భావించబడుతున్నది.

సికింద్రాబాద్ కార్పొరేటర్లకు కూడా తగుప్రాధాన్యమిచ్చి వారి అభిప్రాయాలను కూడా గమనించాలన్న ఉద్దేశంతో యీ సూచన మేయర్ శ్రీ దుసాజ్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 88 (సి) సెక్షన్ ప్రకారం సమావేశపు తేదీ, సమయం, స్థలం మేయర్ నిర్ణయాన్నిబట్టి ఉండగలవు.

### గగారిన్ భారత పర్యటన

#### భారత-రష్యా సాంస్కృతిసంఘం ఆహ్వానం

మాస్కో, జూన్ 19

సోవియట్ వ్యోమ యాత్రికుడు యూరీ గగారిన్‌ను వీలు వెంబడి భారత దేశములో పర్యటించడానికి రావలసినదిగా భారత- సోవియట్ సాంస్కృతిక సంఘాధ్యక్షుడు డా॥ ఎ. వి. బాలిగా ఒక లేఖ ద్వారా ఆహ్వానించినట్లు టాస్ ప్రకటించింది.

ప్రదేశ్ కాంగ్రెసు ద్వితీయ రాజకీయ మహాసభల సందర్భంగా భువనగిరిలో ప్రారంభించబడిన పారిశ్రామిక ప్రదర్శనంలోని ప్రభుత్వ స్టాల్స్‌లో ఒకదానిని విద్యామంత్రి సందర్శిస్తున్న దృశ్యం.

## జిల్లా తాలూకా కేంద్రాల్లో వ్యవసాయానికి చెందిన పరిశ్రమలు

### కేటాయించాలని రాష్ట్రం తలపెట్టినట్లు

### భువనగిరి రాజకీయ మహాసభల విషయనిర్ణయ సభలో ముఖ్య మంత్రి తెలివిడి

భువనగిరి, జూన్ 19

వ్యవసాయ పారిశ్రామికరంగాలమధ్య సమీకరణనుసాధిస్తూ రాష్ట్రపారిశ్రామికాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచేస్తున్న కృషి పట్ల సంతృప్తిని వెల్లడిస్తూ ప్రదేశ్ రాజకీయ మహాసభల విషయ నిర్ణయసభ యీసాయంత్రం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

తీర్మానాన్ని పి.సి.సి ఉపాధ్యక్షుడు శ్రీ పి.వి. నరసింహారావు ప్రతిపాదించగా శ్రీ వాసుదేవనాయక్ బలపరిచారు.

విషయనిర్ణయ సభకుమొత్తం 806 గురు ప్రతినిధులలో 151 మంది హాజరయ్యారు. విషయనిర్ణయసభలో నేడు సంతాప తీర్మానం కూడా పరిశీలించబడింది. మూడో ప్రణాళికను గురించి ప్లానింగ్‌మంత్రి శ్రీపి.రంగారెడ్డి ప్రతిపాదించిన తీర్మానాన్ని నల్గొండ, హైద్రాబాద్ జిల్లా పరిషత్తుల అధ్యక్షులు శ్రీజి.ఎస్.రెడ్డి, డా॥ ఎం.ఎస్. లక్ష్మీనరసయ్యలు బలపరచగా విషయ నిర్ణయసభవారు ఆమోదించారు. కాంగ్రెసును గెలిపించిన ఉత్కళ ప్రజల్ని అభినందిస్తూ పి.సి.సి. కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకట్రావు ప్రతిపాదించిన తీర్మానాన్ని కేంద్రపౌరవిమాన శాఖ డిప్యూటిమంత్రి అహ్మద్ మొహియుద్దీన్ బలపరిచారు; సబ్జక్టు కమిటీ ఆమోదించింది.

విషయనిర్ణయసభ రేపు ఉదయము 8-30కు తిరిగి సమావేశమౌతుంది.

పరిశ్రమల తీర్మానంపై ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్ర దృక్పథం మారినప్పటికీ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే పరిస్థితి సంతృప్తికరంగా లేదన్నారు. రాష్ట్రప్రభుత్వంపరిశ్రమ వికేంద్రీకరణకు పూనుకొని వ్యవసాయానికిచెందిన పరిశ్రమల్ని జిల్లాలు తాలూకాల కేంద్రాలకు కేటాయించదలచిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో సహకారరంగంలో పంచదార ఫ్యాక్టరీలు, బోధన్‌లో కాగితం ఫ్యాక్టరీ, సింధటిక్ మందుల కర్మాగారం, ఎరువుల కర్మాగారాలు ఏర్పాటుకావాలని పేర్కొంటూ ఆయన భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరిని గురించి నిర్ణయం తేలకపోయినప్పటికీదాన్ని రాష్ట్రానికి విభజించి ఏర్పరచడం ఉండదన్నారు. భారీ, మధ్య తరగతి, లఘుపరిశ్రమలకు ఏర్పడినట్లే చేతివస్తువులకై కార్పొరేషన్ ఏర్పాటుకాగలదని శ్రీ సంజీవయ్య తెలిపారు.

### పతాకావిష్కరణము

రాజధానికిముప్పదిమైళ్ళదూరములోగల భువనగిరిలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయ మహాసభలకై నిర్మించబడిన సర్దార్ కేశవనగర్‌లో ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్యత్రివర్ణపతాకాన్ని ఎగురవేయడంతో సభా కార్యక్రమాలు ప్రారంభింపబడినవి.

ముఖ్యమంత్రి ఈసందర్భంగాప్రజలు త్యాగభావాన్ని సేవానిరతిని అలవరచుకోవాలని సలహా ఇచ్చారు. స్వాతంత్ర్యయోధులు ఈ ఉత్తమ గుణాలవల్లనే రాణించారని అన్నారు.

(4 వ పేజి చివరకాలం చూడుడు)

## హైల్కండిలో అల్లర్లు

### 7 గురిమృతి, పోలీసు కాల్పులు కూడా

కలకత్తా, జూన్ 19

కాచార్ జిల్లాలోని హైలకండిలో యీ వేళ భాషోద్యమ వాదులకు,సాయుధవ్యతిరేకులకు మధ్య కొట్లాటల్ని నిరోధించడానికి పోలీసులుకాల్పులుజరిపినట్లు తెలియవచ్చింది- ఉభయ వర్గాల మధ్య కొట్లాటల్లో కనీసం7గురు చనిపోయారనీ పలువురు గాయపడ్డారనీఒక వార్త అందింది

సంగ్రామ పరిషత్తును వ్యతిరేకిస్తూ పదివేలమంది ఊరేగింపుగా హైలకండి నగరంలోకి నలుమైపులనుండి ప్రవేశించి ఆస్తిని ధ్వంసంచేసి బూటీలు అల్లరులుసాగించిన సందర్భంగా కొట్లాటలు జరిగాయని తెలుస్తున్నది.

హైలకండిలో కర్ఫ్యూ, సబ్‌డివిజన్ అంతటా144 సెక్షన్ విధించబడింది.

అస్సాం వ్యవసాయమంత్రి మొయినుల్‌హక్ చౌదరీ తన సొంతజిల్లా కాచార్‌లో మూడుదినాల పర్యటన ముగించుకొని షిల్లాంగ్‌కు ప్రయాణమై వెళుతూ హైలకండిలో కాల్పులు జరిగినట్లు తెలుసుకొని తన షిల్లాంగ్ ప్రయాణం మానుకున్నారు. రేపాయన హైలకండివెళుతారు. సంగ్రామ పరిషత్తు నాయకులు, వారి వ్యతిరేకులకు ఆయన ప్రత్యేకముగా విజ్ఞప్తి చేస్తూ సమస్యా పరిష్కారానికి శాంతిని పరిపోషించాల్సిందిగా కోరారు.

కాల్పులవల్ల ఇద్దరు చనిపోయినట్లు తెలియవచ్చింది.

## తటస్థ రాజ్యాల శిఖరాగ్రసమావేశం

### పాల్గొనడానికి తాము వెళ్లే అవకాశం కలదని ప్రధాని నెహ్రూ

మనాలి, జూన్ 19

కులు లోయలో పదిరోజుల పాటు విశ్రాంతి తీసుకొని ప్రధాని నెహ్రూ ఢిల్లీకి తిరిగి వచ్చారు.

సెప్టెంబర్ 1 వ తేదీన యుగోస్లావియాలోని బ్లెడ్‌లో జరుగబోయే తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశములో పాల్గొనడానికి బహుశః తాము వెళ్ళే అవకాశం ఉన్నదని ఇక్కడ పత్రికాప్రతినిధులకు తెలిపారు. పాలం విమానాశ్రయంలో తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం గూర్చి కొన్ని ప్రశ్నలు వేయగా శ్రీ నెహ్రూ తాము ఇంకా వివరాల పరిశీలించాల్సి ఉన్నదని అన్నారు.

ఒరిస్సాలో కాంగ్రెసు విజయాన్ని గురించి ప్రస్తావనరాగా శ్రీ నెహ్రూ తనకివిషయం ఆశ్చర్యకరమేమీ కాదనీ తన ఎన్నికల ప్రచార పర్యటనలోనే తాను ప్రతిపక్షాల నిర్వీర్యంగా వెల్బడిన గలవు కావున వాటిపట్ల జాలి చెందుతున్నానని చెప్పి ఉన్నానని పేర్కొన్నారు.

పాలం విమానాశ్రయంలో శ్రీ నెహ్రూకు హోం మంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి, రక్షణ మంత్రి శ్రీ కృష్ణమేనన్, సర్దార్ స్వర్ణసింగ్, సత్యనారాయణసిన్హా, డా॥ రాంసుభాగ్ సింగ్ తదితరులు స్వాగత మిచ్చారు. చిలీ రాయబారి కూడా హాజరయ్యాడు

తాను వ్రాసిన పాత లేఖల్ని ఎడిట్ చేసి గ్రంథంగా ప్రచురించడానికి యీ విశ్రాంతి సమయంలో కొంత పని పూర్తిచేద్దామని తలపెట్టిన శ్రీ నెహ్రూకి సమయంలేక ఆ పని చేయలేదట.

## అంగీకారం కుదరకున్న తిరిగి అణ్వస్త్ర పరీక్షలు

### ప్రారంభించగలమని రష్యాకు అమెరికా హెచ్చరిక

వాషింగ్టన్, జూన్ 19

అణ్వాయుధాల పాటవ పరీక్షల నిషేధంపై అంగీకారం కుదరకున్న రెండు ప్రభుత్వాలు తమ రక్షణకై అణ్వాయుధాల పాటవ పరీక్షలతోసహా అన్ని చర్యలు తీసుకోవలసిన అవసరముందని భావించాల్సి వస్తుందని అమెరికా రష్యాను హెచ్చరించింది.

వియన్నా చర్చల సందర్భమున కృశ్చేవ్ ప్రెసిడెంట్ కెన్నడికి అందజేసిన నివేదికకు సమాధానమిస్తూ రష్యా అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధాన్ని కోరుట లేనట్లున్నదని అమెరికా పేర్కొన్నది.

ప్రతిష్టంభన కలిగిన జెనీవాచర్చలు విఫలమైతే నిరాయుధీకరణ ఆశలు అడుగంటుతాయని పునరుద్ఘాటిస్తూ రష్యా సఫలతను కష్టతరం చేయుచున్నదని, కార్యతదానిపై నే నుండ గలదని అమెరికా సమాధానంలో వెల్లడించింది.

మన్నికకు, మంచి పనితనానికి,
లాభసాటి వ్యవసాయానికి

psg PUMPS



పి. ఎస్. జి. పంపు సెట్లు
చాలప్రసిద్ధిచెందినవి
అధికార విక్రేతలు
కిసాన్ బీజీలీఘర్
రాష్ట్రపతిరోడ్ (రైలు బ్రిడ్జి ప్రక్కన) సికింద్రాబాద్.

## దేశంలో ప్రతిచోటా కాంగ్రెసునుగెల్పించండి

శ్రీ పట్నాయక్ విజ్ఞప్తి

కలకత్తా, జూన్ 19

దారిద్ర్యమును నిర్మూలించి దేశములో సామ్యవాద వ్యవస్థను స్థాపించుటకు ప్రతిచోటా కాంగ్రెసు పార్టినే గెలిపించాలని ఒరిస్సా కాంగ్రెసు అసెంబ్లీ పార్టీనాయకుడు శ్రీ విజయానంద్ పట్నాయక్ నిన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్యానంతరం ఒరిస్సాలో కాంగ్రెస్ పార్టీ మొట్టమొదట పర్యాయంగా శాసనసభలో అధికస్థానాలను పొందిన సంతోషంలో పశ్చిమబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ ఆధ్వర్యమున నిర్వహింపబడిన ర్యాలీ సందర్భంగా ఉపన్యసిస్తూ శ్రీ పట్నాయక్ పై విజ్ఞప్తి చేశారు.

పశ్చిమబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జాదవేంద్రనాథ్ పంజా ర్యాలీకధ్యక్షత వహించారు.

.....

## ఒరిస్సా ఎన్నికల్లో డబ్బు ప్రాధాన్యం

విచారణ జరిపించాలని

ప్రజాసోషలిస్టుపార్టీ తీర్మానం

మద్రాస్, జూన్ 19

ఒరిస్సా మధ్యంతర ఎన్నికల్లో నెగ్గుటకు కాంగ్రెస్‌పార్టీ అన్యాయానికి, అవినీతికి పాల్పడిందని ఆరోపిస్తూ పార్లమెంటరీకమిటీద్వారగాని,నిష్పక్షపాత అధికారులద్వారగాగాని విచారణ జరిపించాలని నిన్న ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యనిర్వాహక వర్గం తీర్మానించింది.

ఒరిస్సాఎన్నికల్లో కాంగ్రెస్ లంచమిచ్చుటకు, ఓట్లను కొనుటకు డబ్బు అమితంగా వినియోగించిందని యీ పద్ధతి ప్రజాస్వామ్య వ్యవస్థాభివృద్ధికి మాతన కెడద అని కార్యనిర్వాహక వర్గం తీర్మానంలో పేర్కొన్నది.

ఎన్నికలు క్రమంగా ఎలక్టోరల్ రోల్స్ సిద్ధపరచకుండా నిర్వహింపబడినవని కూడ ఆరోపించబడింది. 1956 ఎలక్టోరల్ రోల్స్ ప్రకారమే మధ్యంతర ఎన్నికలు నిర్వహింపబడినందున వేలకొలది యువకులు ఓటు చేయుటకు వీలులేకపోయిందని తీర్మానంలో పేర్కొనైనది.

.....

## రష్యానుండి ఆయుధసామగ్రి

కొన్ని మిలియన్ డాలర్ల మేరకు

ఇండోనేసియాచే కొనుగోలు

జకార్తా, జూన్ 19

ప్రస్తుతం డచ్ ఆక్రమణలో గల న్యూగినియాను ఆక్రమించుకొనేందుకు ఇండోనేసియాకు రష్యా యుద్ధనౌకలను జలాంతర్గాములను ఫైటర్ విమానాలను ఇస్తున్నదన్న లండన్ నుండే టెలిగ్రాఫ్ ప్రచురించినవార్తపై ఇండోనేసియా రక్షణశాఖ ఉపమంత్రి ఎట్టి వ్యాఖ్యానాన్ని చేయ నిరాకరించాడు.

ఇండోనేసియాకుకొన్నిమిలియన్ల డాలర్ల ఖరీదుచేసే సైనిక సామాగ్రిని రష్యానుండి కొంటున్నది.

.....

## వ్యవసాయ రైతులకు ప్రోత్సాహం

పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వం

శిసు మినహాయింపు స్కీము

రావల్పిండి, జూన్ 19

ఎక్కువ భూమిని సేద్యంలోనికి తెచ్చేందుకై శిసు మినహాయింపు స్కీమును పశ్చిమపాకిస్తాన్ ప్రభుత్వం అమలు పరచదలుస్తున్నది.

ఇప్పటివరకు పారిశ్రామిక వేత్తలకు పన్నుల మినహాయింపు సౌకర్యంఇవ్వబడుతున్నది. అనగా క్రొత్తగాస్థాపింపబడే పరిశ్రమలకు మూడేండ్ల వరకు పన్నులు వసూలు చేయబడవు. ఇదే విధముగా క్రొత్తగా సేద్యంలోకి తేబడే భూములకు మూడుసంవత్సరాలవరకు శిస్తు వసూలు చేయబడవు.

---

## 'పి.ఎస్.పి.కాంగ్రెసుతో పొత్తు కలవదు'

సంయుక్త కార్యదర్శి వివరణ

మద్రాసు, జూన్ 19

ప్రజాసోషలిస్టుపార్టీ కాంగ్రెసుతో గాని, కమ్యూనిస్టులతోగాని,స్వతంత్ర పార్టీ లేదా జనసంఘంతోగాని ఎట్టి ఒప్పందమూ కుదుర్చుకొని ఎన్నికల్లో పనిచేయాలని తలపోయడం లేదని పి.ఎస్.పి. సంయుక్తకార్యదర్శి శ్రీ పేర్రిభాషిణ్ యిక్కడవ్యక్తంచేశారు

పి.ఎస్.పి. జాతీయకార్యవర్గంలోని ఎవరుగాని ఎట్టి ఒప్పందాలను సూచించలేదనీ అలాంటిఅభిప్రాయమే లేదనీ శ్రీ పేర్రిభాషిణ్ తెలుపుతూ "మా అభిప్రాయం మేముసోషలిస్టులమనీ మేము విడిపోయామనీ" అన్నారు. కాబట్టి యితర సోషలిస్టుపార్టీలు ఒప్పందానికి సూచనచేస్తే పి.ఎస్.పి ఆలోచిస్తుందనికూడా ఆయనఅన్నారు


ప్లవ సం॥ నిజ జ్యేష్ఠ శు॥ సప్తమి
రా. 1-38 ఘం॥ రా 7-7
రా. సు. 3-3 సూ॥ 4-49 వరకు
(శాలివాహన శకము: 30-3-1883)
20-6-1961 మంగళ వారము


"పాపక్షయమున బోధం, బాపాదింపఁ బడి మెఱుఁగు టద్దము కరణిం జూపునకు వచ్చుఁ దనుఁ దా, నాపురుషుఁడు గాంచు పనికి నైతన్మయతన్."

— భారతము (శాంతి)


# గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

20 జూన్ 1961

మంగళ వారము


## ఆంధ్ర విశ్వ విద్యాలయ ఉపాధ్యక్ష పదవి

ఆంధ్ర విశ్వ విద్యాలయ ఉపాధ్యక్ష పదవికి డాక్టర్ ఏ. యల్. నారాయణ గారు నియమితులైనారను వార్త అధికార పూర్వకముగా పత్రికలలో ప్రకటితమైనది. ఈ విధముగా కొంత కాలము నుండి ఆంధ్ర విశ్వ విద్యాలయ వ్యవహారాలలో యేర్పడిన ప్రతిష్టంభన తొలగిపోయినది. క్రొత్తగా నియమితులైన ఉపాధ్యాయులు తమ పదవిని స్వీకరించి, ఉపాధ్యక్ష బాధ్యతలు సమర్థవంతముగా నిర్వహించ గలరని ఆశించుచున్నాము. నియమావళి ప్రకారము నియుక్తులైన ఉపాధ్యక్షులు లేనందువలన రెండుమూడు నెలలనుండి ఆంధ్ర విశ్వవిద్యాలయ వ్యవహారాలలో అస్థిరత్వము యేర్పడి ఆందోళన కలిగించినది. ప్రస్తుతము యీ అస్థిరత్వము తొలగిపోయి, యీ సమస్య పరిష్కార మగుట ఆంధ్ర మహాజను లందరికిని సంతోషకరమైన సంగతి.

నిజానికి కొంచెము ఆలోచించినచో, యీ విధమైన పరిస్థితి యేర్పడ వలసిన ఆవశ్యకతయే లేకుండెను. సులభముగా పరిష్కారము కావలసిన యీ సమస్య అనవసరముగా తీవ్ర స్వరూపము దాల్చినది. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష పదవి మిక్కిలి ఉన్నతమైనది; అత్యంత గౌరవప్రదమైనది. ఇటువంటి పదవిని లేనిపోని వాదోపవాదాలలో పడవేయుట యెంత మాత్రము అభిలషణీయము కాజాలదు. కొంత ఆలస్యముగనైనప్పటికిని, యీ వాదోపవాదాలకు స్వస్తి చెప్పి సరియైన చర్య తీసికొనబడుట సంతోషకరమైన సంగతి. ప్రస్తుతము కలిగిన యీ అనుభవము యికముందు మార్గదర్శకముగా నుండి, యిటువంటి పరిస్థితి తిరిగి కలుగకుండునట్లుగా ఉపయుక్తము కాగలదని ఆశించుచున్నాము.

విశ్వవిద్యాలయానికి ప్రత్యేకమైన చట్టము కలదు. ఈచట్టము ఆంధ్ర విశ్వ విద్యాలయానికి మాత్రమే ప్రత్యేకమైనది కాదు; రాష్ట్రములోని మూడు విశ్వ విద్యాలయాలకును ఒకేవిధమైన చట్టమును ఆంధ్రప్రదేశ్ శాసన సభ కొన్ని సంవత్సరాలక్రింద ఆమోదించియుండెను. అఖిల భారత స్థాయిలో విద్యావేత్తల చేత ప్రశంసింపబడి, ఢిల్లీ మొదలైన విశ్వ విద్యాలయాలలో అనుసరింపబడుచున్న చట్టము వంటిదే మన విశ్వవిద్యాలయాలకును వర్తింపబడుచున్నవి. ఈ చట్టములో విశ్వ విద్యాలయ ఉపాధ్యక్ష పదవిని గూర్చి నిర్ణీతమైన విధానము కలదు. ఈవిధానము ప్రకారము చేయబడిన సూచనను ఆమోదించుట సర్వవిధాల సమంజసమైన పద్ధతి. ఇట్లు ఆమోదించనందువలన మన ఆంధ్ర విశ్వవిద్యాలయ వ్యవహారాలలో క్లిష్టసమస్యలు ఉత్పన్నమైనవి. చట్టము ప్రకారము ఉపాధ్యక్ష నియామక సంఘములో విశ్వ విద్యాలయ ఛాన్సలర్ గారు ఒకరిని, సిండికేటు యిద్దరిని నియమించవలసి యుండును ఈముగ్గురును విశ్వ విద్యాలయములో సంబంధము లేని విద్యావేత్తలై యుందురు. ఈ ముగ్గురు కలిసి ఉపాధ్యక్ష పదవికి మూడు పేరులను సూచించవలసి యుండును. ఇందులో ఒకరిని ఛాన్సలర్ గారు ఉపాధ్యక్ష పదవికి నియమించవలసియుండును. ఈ ప్రకారము ఈ ముగ్గురిలో ఒకరిని నియమించనందువలన ఆంధ్ర విశ్వ విద్యాలయ రంగములో ప్రతిష్టంభన మొదలైనది.

ఉపాధ్యక్ష పదవి కొరకు ముగ్గురు వ్యక్తులను సూచించుటకు యేర్పాటు చేసిన సంఘములో డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ గారు, సుప్రీం కోర్టు న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావుగారు, కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ గోపాల రెడ్డి గారు నియమితులై యుండిరి. ఈ ముగ్గురు కలిసి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష పదవికి ముగ్గురువ్యక్తులను సూచించియుండిరి. ఈ ముగ్గురు వ్యక్తులలో ఛాన్సలర్ గారు ఒకరిని తప్పక నియమించవలసి యుండెను. కాని అట్లు చేయక, యిందులో యే యొకరిని నియమించక, క్రొత్తగా మరి ముగ్గురిని సూచించ వలసిదవని యీ సంఘమును ఛాన్సలర్ గారు కోరియుండిరి. తాము జేసిన సూచనలను ఆమోదించనందున బాధ్యత గల యీ వ్యక్తులు మరొక ముగ్గురి వ్యక్తులను సూచించుటకు నిరాకరించి యుండిరి. అంతే కాదు, తమ సూచనలను పాటించనందున యీ సంఘము నుండి డాక్టర్ లక్ష్మణ స్వామి మొదలియార్ గారు న్యాయమూర్తి కోకా సుబ్బారావు గారు రాజీనామా నిచ్చియుండిరి. ఈ రాజీనామా నిచ్చి వారు సమంజసముగా వ్యవహరించినారని చెప్పక తప్పదు. బాధ్యత గలవారిని ఒక కార్యమునకు నియమించి, వారి సూచనలను చులకనగా త్రోసివేయుట సరియైన పద్ధతి కాజాలదు. అట్లు జరిగినప్పుడు, వారు వైదొలగుటలో ఆశ్చర్య మేమియును లేదు. తరువాత ఛాన్సలర్ గారు మరొక యిద్దరిని తమ ప్రతినిధులుగా యీరాజీనామాలను యిచ్చిన వారి స్థలములో నియమించవలసినదని సిండికేటును కోరియుండిరి. కాని సిండికేటు యిట్లు నియమించుటకు చట్టము ప్రకారము తనకు అధికారము లేదని చెప్పుట జరిగినది. సిండికేటు బాధ్యతగల సంఘము; చీటికిమాటికి, తాను యెన్నుకొనిన వ్యక్తులను మార్చి క్రొత్త వారిని నియమించుట సిండికేటు గౌరవానికి ఉన్నత స్థానానికి తగినదికాదు. ఈ విధముగా ఆంధ్ర విశ్వవిద్యాలయములో ప్రతిష్టంభన యేర్పడియుండెను.

ఈ పరిస్థితిలో ప్రస్తుత విశ్వ విద్యాలయ ఉపాధ్యక్ష నియామకం జరిగినది. డాక్టర్ లక్ష్మణ స్వామి మొదలియార్, శ్రీ కోకా సుబ్బారావు, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు మొదలు సూచించిన ముగ్గురి వ్యక్తులలో నొకరైన శ్రీ ఎ. ఎల్. నారాయణ గారిని తుట్టతుదకు ఛాన్సలర్ గారు నియమించినారు. ఈ కార్యము మొట్టమొదలే జరిగిన బాగుండెడిది. ఆలస్యముగ నైనప్పటికిని చట్టము ప్రకారము నియమితమైన ముగ్గురు విద్యావేత్తల సంఘము సూచించిన వారిలో నొకరిని ఛాన్సలర్ గారు నియమించి, యేర్పడిన ప్రతిష్టంభనను తొలగించుటకు కావలసిన చర్యను తీసికొనుట ముదావహము.

# ప్రణాళికలలో సాంఘిక సంక్షేమం

## రాష్ట్రములో సాధించబడిన అభివృద్ధి

హైద్రాబాద్, జూన్ 19

వెనుకబడిన తరగతుల వారి సంక్షేమము చూసే బాధ్యతను భారత రాజ్యాంగము రాష్ట్రాలపై ఉంచింది. రాజ్యాంగము 46వ నిబంధన ప్రకారం, నికృష్ట జీవితము అనుభవిస్తున్న వారి, ముఖ్యముగా షెడ్యూల్డు కులాలు షెడ్యూల్డు తెగలవారి ఆర్థిక, వైజ్ఞానిక శక్తిని రాష్ట్రం అభివృద్ధి చేయాలని ఒక ఆదేశ సూత్రముగా పేర్కొనబడింది.

రాజ్యాంగములో 313 నుండి 342 నిబంధనలవరకు షెడ్యూల్డు కులాలు తెగలవారు అనుభవించదగు ప్రత్యేక వసతులను కల్పించారు. వెనుకబడిన తరగతులవారి ఆర్థిక, సాంఘిక ఇబ్బందులను తొలగించడానికై సిఫార్సులను సూచించేందుకు ఒక సంఘాన్ని నియమించే అధికారము రాజ్యాంగములో 340వ నిబంధన ప్రకారము రాష్ట్రపతికి ఉంటుంది.

షెడ్యూల్డు కులాలు, తెగలు, విముక్త జాతులు, ఇతర వెనుకబడిన తరగతులు సాంఘికముగా, ఆర్థికంగా వెనుకబడినవారుగా గుర్తించబడ్డారు. షెడ్యూల్డు కులాలు అంటే ముఖ్యముగా సామాజికముగా అంటరానివారుగా పరిగణించ బడుతున్నారు. వీరు ఆర్థికముగానూ బాగా వెనుకబడినవారే. ఈ రాష్ట్రములో, 1951 జనాభా లెక్కలప్రకారం, షెడ్యూల్డు కులాలవారి సంఖ్య 44 లక్షలు. అంటే రాష్ట్ర జనాభాలో వీరిశాతము 14.7 అన్నమాట. ఇక షెడ్యూల్డు తెగలనే వారు, అదొక విభిన్నమైన, సాంప్రదాయ జీవితము గడుపుతూ, ఇతర సమాజమునుంచి చాలవరకు దూరముగా ఎక్కడో పర్వత ప్రాంతాల్లోనూ, అడవులలోనూ నివశిస్తూ ఉంటారు. ఈ రాష్ట్రములో వారి జనాభా 11.5 లక్షలు. పోతే, మాజీ నేరస్థుల తెగలు. వీళ్ళు ఇంతకు మునుపు నేరస్థుల తెగల చట్టం క్రింద నమోదయ్యేవారు. ఐతే 1948 లో యీచట్టము నిబంధనలనుంచి వారిని విముక్తిచేసి అప్పటినుండి "విముక్త జాతులు"గా పిలువబడుతూ వచ్చారు. రాష్ట్రములో వీరి సంఖ్య 2.5 లక్షలు. పైతరగతులవారుపోగా ఇంకాఅనేక కులాలు వెనుకబడిన తరగతులుగా గుర్తించబడ్డాయి. వీరు ఆర్థికముగా సాంఘికముగా వెనుకబడిన వారు, మొత్తము మీద రాష్ట్రములో వీరి జనాభా గణింపరగింది దాదాపు రాష్ట్ర జనాభాలో 23శాతము అంటే సుమారు 76 లక్షల మంది యీరకమైన కులాలకు చెందినవారు.

వెనుకబడిన తరగతులు ప్రజల సంక్షేమము నిమిత్తము రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ విద్య, ప్రజారోగ్యము, గృహనిర్మాణము, ఆర్థికరంగాలలో అనేక సహాయక చర్యలు తీసుకుంటున్నది. ఈ తెగలవారికై ఏటా మామూలుగా ఖర్చుచేసే రు.136 లక్షలుగాక ద్వితీయ ప్రణాళికా కాలములో మరో రు. 681 లక్షలు వ్యయపరచటము జరిగింది. తృతీయ ప్రణాళికలో వీరి సంక్షేమానికి రాష్ట్రరంగములో రు. 537 లక్షలు ప్రత్యేకించబడినవి.

ఇదిగాక, కేంద్ర ప్రభుత్వ రంగములో, ద్వితీయ ప్రణాళికలో రు. 7.41 లక్షల వ్యయముతో "సాంఘిక నైతిక అభివృద్ధి, తరువాత జాగ్రత్త కార్యక్రమాలు" అనే పేరున ఒక పథకము చేపట్టబడింది. ఈ పథకం క్రింద, పురుషులకు రెండు రాష్ట్రస్థాయి గృహాలు, ఆరు జిల్లాస్థాయి రక్షణ గృహాలు తెరిచారు. తృతీయ ప్రణాళికలో ఆంధ్రలో రెండు, తెలంగాణాలో రెండు మొత్తము మరో నాలుగు జిల్లారక్షణ గృహాలు రు.1.50 లక్షల ఖర్చుతో తెరువాలని సంకల్పం

మామూలు పథకాల క్రింద రెండు శిక్షకుల గృహాలు, అనాథ శరణాలయము ఒకటి హైదరాబాదు నగరములో సాంఘిక సంక్షేమశాఖ అధ్వర్యాన నడుపబడుతున్నాయి.తృతీయ ప్రణాళికాకాలములో, కేంద్ర రంగం క్రింద, మొత్తము రు. 2.50 లక్షల వ్యయముతో ఆంధ్రలో రెండు, తెలంగాణాలో ఒకటి-మూడు శిక్షకుల గృహాలు తెరువడానికి ప్రయత్నాలు జరుగుతున్నై.

### మహిళా సంక్షేమం

స్త్రీలప్రత్యేకావసరాలను తీరుస్తూ, సమాజములో వారిస్థానము ఏమిటో లోకానికి తెలియ జేయటమే మహిళ సంక్షేమశాఖ ప్రథమ కర్తవ్యము. ఈ శాఖ సాధారణ కర్తవ్యాలు, మహిళలు ఆర్థికముగాను, సాంఘికముగా, సాంస్కృతికముగా ఉన్నత స్థానాన్ని పొందేట్టు జేయడము. సాంఘిక సేవా రంగములో పునరావాసము కల్పించి, అనర్థకాలను తొలగించడములాంటి కార్యాలుకూడా యీ శాఖ నిర్వహిస్తోంది.

నిరుపేద కుటుంబాలకు చెందిన భర్తృవిహీనులకు, భర్త వదలిపెట్టిన వారికి ఇతర అనాథులకు రక్షణ, సహాయము కల్పించడానికై హైదరాబాదు, అనంతపురం, ఖమ్మంపురములలో మూడు సేవాగృహాలు తెరిచారు. సేవాగృహాలనుంచి విడుదలచేసిన స్త్రీలకు పునరావాస కార్యక్రమము క్రింద, వారు తమ కాయకష్టముతో జీవనము సంపాదించుకో వీలుగలిగేలా, స్వీయవృత్తినైపుణ్యాలు కొనుటకునేందుకు కొంత పెట్టుబడి ధనము మంజూరు చేయబడుతుంది మహిళా సంక్షేమశాఖలోని ఫీల్డు సిబ్బందికి సాంఘిక సేవలో ఆధునిక శాస్త్రీయ పద్ధతులందు తర్ఫీదు నివ్వడానికై హైద్రాబాదులో ఒక శిక్షణ సంస్థ ప్రారంభించటము జరిగింది. టైప్ రైటింగ్, పార్టుహాండ్, బుక్-కీపింగ్, అకౌంటెన్సీ మొదలైన సాంకేతిక కోర్సులు నడిపి, స్వల్పాదాయ తరగతులకు చెందిన విద్యాధికులైన నిరుద్యోగ బాలికలకు లాభంచేకూర్చడానికి శ్రీకాకుళం,ఏలూరు,కర్నూలు, అనంతపురం, కడప, హైదరాబాదు, వరంగల్, నిజామాబాదులో మొత్తం 8 వృత్తి కేంద్రాలు ఆరంభించారు. ద్వితీయ ప్రణాళికలో యీ కేంద్రాలలో 240 మంది అభ్యర్థినులు శిక్షణ పొందారు. పల్లెప్రాంతాలనుండి వచ్చే బాలికల సౌకర్యార్థము యీ శిక్షణ కేంద్రాలలో వసతి సదుపాయాలు కూడా కల్పించబడ్డాయి.

ఇవిగాక, సాంఘిక, నైతిక పురోభివృద్ధి తరువాత జాగ్రత్త కార్యక్రమాల క్రింద 8 రాష్ట్ర గృహాలు, 4జిల్లా రక్షణ గృహాలు తెరువబడినవి.

### ఏజన్సీ పథకాలు

మలయప్పన్ సంఘము సిఫార్సులననుసరించి, గిరిజన మహిళల కొరకు ఏజన్సీ జిల్లాలైన శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలో,ప్రప్రథమముగా 1951-52 సంవత్సరములో స్త్రీల సంక్షేమ శాఖలు తెరిచారు. మహిళా సంక్షేమశాఖ కార్యకలాపాలను ఏజన్సీ ప్రాంతాల మారుమూల గ్రామాలకుకూడా విస్తరింపజేసేపనులు పుతో మరో 10 స్త్రీ సంక్షేమశాఖలు ప్రారంభించటము జరిగింది. మహిళా సంక్షేమశాఖ వివిధ కార్యకలాపాలు నిర్వహించడానికిగాను ద్వితీయప్రణాళిక కాలానికి రు. 18.712 లక్షలు వెచ్చించబడినవి.

తృతీయ ప్రణాళికలో మహిళా సంక్షేమశాఖకు రు. 41.71 లక్షలు కేటాయించబడ్డాయి. ఇదిగాక ప్రత్యేకముగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలవారి సంక్షేమానికి 15 శాతము, 3 శాతము ఆధారంగా మొత్తము రు. 7.25లక్షలు కేటాయించారు

మహిళా సంక్షేమశాఖ తృతీయ ప్రణాళికాపథకములో ఒక ముఖ్యాంశము శిశు సంక్షేమానికి ప్రాధాన్యత నివ్వడము. గత సంవత్సరాల అనుభవము ఆధారము చేసుకుని, ఇప్పుడు పనిచేస్తున్న సంస్థలు, వాటికవసరమైన అనుబంధాలతో, అభివృద్ధి పరచబడుతాయి. జిల్లా అధికార్లమధ్య, శాఖల స్థాయిలో ఫీల్డు సిబ్బంది మధ్య ఇంతవరకు కొరవడిన సమన్వయాన్నికల్పించడానికి లయొజైన్ ఆఫీసర్లను నియమించడముద్వారా యీశాఖ కార్యకలాపాలు మరింత పటిష్టవంతము జేయడానికి కృషి జరుగుతోంది.

## సదాశివపేట సమితి భవనంప్రారంభోత్సవం

రాష్ట్ర ముఖ్యమంత్రిచే

మెదక్, జూన్ 19

పంచాయతీ స్థాయిలో అమలు జరిగే ప్రగతి కార్యక్రమాలు నిర్వహించడంలో అధికారులు అనధికారులు సమన్వయ దృక్పథంతో వ్యవహరించవలసిన అవసరమెంతైనా వున్నదని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అన్నారు.

గత గురువారంనాడు సదాశివపేటలోని పంచాయతీ సమితి కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభిస్తూ చేసిన ప్రసంగంలో దేశములో పేదరికము, నిరక్షరాస్యత నిర్మూలించడానికి గ్రామీణ సంక్షేమ పథకములు ఉపయోగపడగలవని చెప్పి వాటి ప్రాముఖ్యమును పేర్కొన్నారు. ప్రగతిని సాధించుటకు గ్రామీణుల జీవితాలను మెరుగుపర్చాలని ముఖ్యమంత్రి సలహాఇచ్చారు.

ఇక్కడ అభ్యుదయ కార్యక్రమాలు తృప్తికరంగాసాగటానికి కృషిచేస్తున్న స్థానిక సమితి సభ్యులను, బ్లాక్ అధికారులను గ్రామీణులను ఆయన అభినందించారు.

ఈసమితిలో 40 గ్రామాలువున్నవి.

సమితి కార్యాలయానికి చెందిన పోరూరుకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి పారంభోత్సవంచేశారు.

ఈ ప్రారంభోత్సవాలకు ముందు రాష్ట్రముఖ్యమంత్రి, వ్యవసాయశాఖమంత్రిని 40 ఎడ్లు కట్టినబండిలో ఆశీనులనుచేసి గ్రామస్థులుసగౌరవంగా ఊరేగిస్తూ సభాస్థలికి తీసుకువచ్చారు.

అనంతరం జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షులు,సదాశివపేట పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ జె. రాంరెడ్డి అతిథులకు, సభికులకు స్వాగతంచెప్పారు.

---

## రైల్వే బోర్డు, రైల్వే సిబ్బంది జాతీయ సమాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 19

రైల్వేబోర్డుప్రతినిధులకూ, భారత రైల్వే సిబ్బంది జాతీయ సమాఖ్య ప్రతినిధులకు మధ్య జరిగిన రెండు రోజుల సమావేశం 15 వ తేదీన ముగిసినదనీ, సిబ్బందిని నిర్ణీతకాలంలో బదిలీలుచేయడం కొన్ని తరగతుల ఉద్యోగుల ప్రమోషనులు, మూడవ తరగతి ఉద్యోగులనివాస గృహాలలో విద్యుచ్ఛక్తి పంకాల ఏర్పాటు, కొన్ని తరగతుల ఉద్యోగుల సీనియారిటీ, జీతాలకు సంబంధించిన అంశాలను గురించి చర్చ జరిగినదనీ కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ (రైల్వే బోర్డు) నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది. రన్నింగు స్టాఫ్‌కు ప్రత్యేక అలవెన్సుకు సంబంధించిన సిఫార్సులతో సహా వేతన నిర్ణాయక సంఘం చేసిన అన్ని సిఫార్సుల అమలుకు సంబంధించిన అంశాలను చర్చించడానికిపై సమాఖ్య ప్రతినిధులు, రైల్వే బోర్డు ప్రతినిధుల సమావేశం జరగాలని నిర్ణయించారని కూడా ఆ ప్రకటనలో వున్నది.

---

## అర్జంటైనాలో భారత రాయబారి

న్యూఢిల్లీ, జూన్ 19

అర్జంటైనాలోని భారతరాయబారి మేజర్ జనరల్ తారాసింగ్ చాల్ ఉరుగ్వేకు గూడా భారత దౌత్య ప్రతినిధిగానియమింపబడినారు.

---

## అరబ్ దేశాలకు ఏకైక రక్షణ వ్యవస్థ

కైరోలో జరిగిన సమావేశంలో

నిర్ణయం

కైరో, జూన్ 19

ఐక్య అరబ్‌లీగ్ నాయకత్వంలో ఏకీకృత సైనిక అధ్యక్షవర్గాన్ని అరబ్ దేశాలన్నీ ఏర్పరచుకోవడానికి అంగీకరించాయి. ఇక్కడ అరబ్‌లీగ్ హెడ్ క్వార్టర్స్‌లో గత ఎనిమిదిరోజులుగా జోర్డాన్, ఇరాక్ సౌదిఅరేబియా, లెబనాన్, యమన్, మొరాకో, ఐక్య అరబ్ రిపబ్లిక్ దేశాల రక్షణ మంత్రులు సైనిక ప్రధానఅధికారులు సమావేశమవుతున్నారు.

---

## స్ట్రాస్‌బర్గు ప్యారిస్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదం

ప్యారిస్, జూన్ 19

స్ట్రాస్‌బర్గుప్యారిస్ ఎక్స్‌ప్రెస్‌బండి ప్రమాదానికి గురై 21మంది చనిపోయారు. 109 మంది గాయపడినారు.

---

## చకోస్లవేకియాలోని చైనా రాయబారి తొలగింపు

పెకింగ్, జూన్ 19

చెకోస్లవేకియాలోని చైనా రాయబారి పాల్ యింగు తొలగింపబడినటులనవ చైనా వార్తా సంస్థ ప్రకటించినది.

---

## పూనాకు రాష్ట్రపతి రాక

పూనా, జూన్ 19

రాష్ట్రపతి డాక్టరు రాజేంద్ర ప్రసాద్ నేటి ఉదయము ఇక్కడికి రాగా ఘనమైన స్వాగతము ఇవ్వబడింది. వీరి వెంట బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ్ గూడా వచ్చారు. పూనా రైల్వేస్టేషన్‌లో వీరికి ముఖ్యమంత్రి చ్యవన్ పూనా మేయర్ తదితరులు స్వాగతము చెప్పారు.

---

## అల్జీరియాలోతిరుగుబాటు దారులదాడి

ఇద్దరి మరణం, 18 గురికి

గాయాలు

అల్జియర్స్, జూన్ 19

అల్జీరియాలో తిరుగుబాటు దారుల దాడి ఫలితంగా మొన్న ఇరువురు చనిపోయారని, మరో 18 గురు గాయపడ్డారని నిన్నిచట ప్రకటించబడింది.

చనిపోయిన యిద్దరిలో ఒకరు మహమ్మదీయుడు, రెండవ వ్యక్తి యురోపియను. మహమ్మదీయుడు గ్రినేడ్ ప్రేలి చనిపోయాడని, యూరోపియన్ గొంతుపై కాల్చి చంపివేయబడ్డాడని ఆ ప్రకటనలో పేర్కొనైనది.

---

## జనపనార వ్యాపారాన్ని జాతీయం చేయాలి

కార్మికుల జాతీయ సంఘ

అభ్యర్థన

కలకత్తా, జూన్ 19

ముడి జనపనార వ్యాపారానికి సంబంధించిన అన్ని విషయాలను ప్రభుత్వం నిర్వహించాలని జనపనార గరిష్ఠ ధరను నిర్ణయించాలని ఈ విధంగా రైతులకు మధ్యదళారుల నుండి రక్షణ ఇవ్వాలని జనపనార కార్మికుల జాతీయ సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కోరింది.

## పారశీ వివాహ చట్టం

హైద్రాబాద్, జూన్ 19

1936 వ సంవత్సరపు పారశీ వివాహం, విడాకుల చట్టం నిబంధనల క్రింద, సదరు చట్టం క్రిందికి వచ్చే వివాదాల పరిష్కారంలో సహాయపడే నిమిత్తమై ప్రతినిధులుగా వ్యవహరించడానికి యీ క్రింద పేర్కొన్న వ్యక్తులను, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల కొరకు ప్రభుత్వం నియమించింది:-

1. శ్రీమతి జినోబియా ఆర్. డి. రాంజీ. 2. శ్రీ ఫ్రా మోర్జ్ డి. ఇంజనీర్, 3. శ్రీ నౌజర్ సి. కమ, 4 శ్రీ హర్‌మస్జీ, డి. పట్చా 5. శ్రీ మతి ఖుర్షిద్ బానూ పార్జీ ఖుర్షిద్, 6. నవాబ్ ఎరచ్‌యార్ జంగ్ బహద్దుర్, 7. శ్రీ దిన్షా డి. ఇటాలియా, 8. ఫరిదూన్ ఎస్. ఛనాయ్, 9. శ్రీమతి జర్నా మా ఎస్. ఛనాయ్, 10. శ్రీ సొరాబ్జీ ఎం. ప్లంబర్, 11. శ్రీ కెకిహెచ్. బెంగాలి, 12. శ్రీ సొరాబ్ ఇ. నక్రా, 13. శ్రీ సోలి ఎఫ్. పెస్టోంజి, 14. శ్రీ రషీద్ ఎస్. ఛనాయ్. 15. శ్రీ దాదె ఎ బనజీ, 16 ఖాన్ బహద్దుర్ సి. బి. తారాపూర్‌వాలా, 17. శ్రీ సొలారాబ్ జె. తారాపూర్‌వాలా. 18. డా॥ ఎం. ఆర్. వాడియా 19. డా కె ఎస్. జాల్నావాలా, 20. శ్రీ యాద్గార్ ఎస్. ఎఫ్. ఛనాయ్.

---

హనుమాన్ టెక్డీవద్ద వున్న ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలను సుల్తాన్‌బజారులోని సెంట్రల్ బ్యాంకుకు యెదురుగావున్న భవనములోకి తరలించబడినది. ఈ విద్యాసంస్థలో, తెలుగు బోధనా భాషలో చదివే విద్యార్థులకు 6 వ తరగతి నుంచి 8 వ తరగతి వరకు ప్రవేశము కల్పించబడుతుంది.

# చలం జీవితం మహోన్నత కళాఖండం

## సన్మానసభలో చలంపై ప్రశంసల పూలజల్లు

రమణాశ్రమం, జూన్ 19

చిత్తూరు శారదాపీఠం తరపున మహాకవి చలంగారికి రమణాశ్రమంలో ఈమధ్య వైభవోపేతమైన సన్మానము జరిగినది ఈ మహోత్సవంలో చిత్తూరు నుండి సాహితీవేత్తలు, న్యాయవాదులు, పత్రికా సంపాదకులు, కవులు తదితర ప్రముఖులు దాదాపు నలభైమంది పాల్గొన్నారు.

ఈ సన్మాన సభను సుప్రసిద్ధ తమిళ కవి శ్రీ కంచి అమృతంగారు ప్రారంభిస్తూ యిలా అన్నారు.

"ఆంధ్ర సాహిత్యంలో మహోజ్వల స్థానాన్ని ఆక్రమించిన మహాకవి చలంగారిని సన్మానించడానికి ఆంధ్రదేశంనుండి తమిళదేశంలోని తిరువణ్ణామలైకి శారదా పీఠమే కదిలి రావడం ఒక మహాద్భుతమైన సంఘటన" తమిళ సాహితీ వేత్తల తరపునతమ అభి వందనలను తెలిపారు.

పల్లూరు శ్రీరామానందాశ్రమ వ

# లేఖిపాళి

## రాజకీయ బాధితుల బాధలు

ఆర్యా! తె

తెలంగాణ ప్రాంతపు 9 జిల్లాలలో గల రాజకీయబాధితులకు భూములొసంగెదమని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము 26-5-60న జి. ఓ. ఎం. ఎస్. నెం. 1110 ప్రకటించిన పథకటనను అనుసరించి తైలుసర్టిఫికెట్లు ఇతర ధృవపత్రములు సంపాయించే వరకు తలపాగీణము తోకకువచ్చినది. సర్వే నెంబర్లు పేర్కొని వినతి పత్రములు తహసీల్ ఆఫీసులలో సమర్పించితిమి. ఏ ఆఫీసుకు వెళ్లినా డబ్బు ప్రధానం. ఏనాడో మన మాతృభూమి స్వాతంత్ర్యముకయి పోరాడి కారాగార శిక్షలను అనుభవించి స్వాతంత్ర్యమును సాధించితిమి కాని యీనాడు మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రకటించిన ప్రకటన యీనాటివరకు కూడా అమలులోకి రానందున కూటికి గుడ్డకు అలాడుచునానాఇకట్టులకుగురి కావలసి వచ్చినది. ఆంధ్రలో రాజకీయ బాధితులకు భూములొసగి కనీసం నాలుగు సంవత్సరాలు కావచ్చుచున్నది. కాని తెలంగాణ రాజకీయ బాధితులకు నేటి వరకు ఎలాంటి ఆర్థిక సహాయము ప్రభుత్వము చేయలేదు. ఎంతోమంది రాజకీయబాధితులు కొలువులు లేక క్రమంగా భోజనము కూడా లేక యున్నారు. కనుక ప్రభుత్వము శీఘ్రముగా చర్యతీసుకోవాలని కోరుచున్నాము. ఇట్లు

కొందరురాజకీయ బాధితులు

## నందికుండి గ్రామంలో రోడ్డు ప్రమాదం

హైద్రాబాద్ జూన్ 19

నందికుండి గ్రామంలో యీనెల 14 న సంభవించిన రోడ్డు ప్రమాదములో గాయాలకు గురి అయిన యల్లయ్యఅనే చాకలి నిన్న యిక్కడ ఉస్మానియా ఆస్పత్రిలో మృతిచెందాడు.

ఇక్కడకు 20 మైళ్ళ దూరములో వున్న నందికుండి గ్రామానికి సైకిలు మీద వెళ్లుతుండగా అతని సైకిలు లారీకి తగిలినందు కారణాన గాయపడటము జరిగింది. తర్వాతయల్లయ్యను చికిత్స కొరకు ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చటం జరిగిందని తెలుస్తున్నది.


# ప్రకటన

## అనంతలక్ష్మి ఆయుర్వేద కళాశాల

స్టేషన్ రోడ్డు, వరంగల్ (ఆంధ్ర).

స్థాపితము: 1956.

పై కళాశాలయందు ప్రభుత్వము వారి పాఠ్య ప్రణాళిక ననుసరించి 5 సంవత్సరముల కుద్దాయుర్వేద శిక్షణ తరగతులకు ఫ్రీ ప్రొఫెషనల్ (ఆయుర్వేద) కోర్సునందలి ప్రవేశమునకు నూతన విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తు చేయగోరు విద్యార్థులు తెలుగు తెలిసి మెట్రిక్యులేషన్ లేక S. S. L. C. లేక H. S. C. లేక అందుకు సమమగు విద్యార్హతలు కలవారై ది. 15-7-1961 నాటికి 16 సంవత్సరముల వయస్సు నిండిన వారై యుండవలెను. P. U. C. లేక మల్టిపర్పస్ H. S. C. పరీక్షయందు ఉత్తీర్ణులై సైన్సు గ్రూపువారై సంస్కృతము తెలిసియుండిన ప్రవేశమునందు ప్రాధాన్యత యివ్వబడును.

దరఖాస్తు ఫారములకు కళాశాల ప్రిన్సిపాల్ గారికి రు. 1-00 మజిస్ట్రేట్ ద్వారాగాని ఆఫీసులో స్వయముగా గాని చెల్లించి పొందవలెను దరఖాస్తు చేరవలసిన గడువు ది. 5-7-1961.

(సం). బి. వీరభద్రరావు

సెక్రెటరి

అనంతలక్ష్మి ఆయుర్వేద కళాశాల,

వరంగల్.


## ఆకాశవాణి

### హైద్రాబాదు-ఎ

బుధవారం జూన్ 21

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 ఎ ఎమ్. మా టి కృష్ణశర్మ: వీణ 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం- వా, 8-15 హిం- వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ జోన్‌పురి 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే). 1-00 మహిళా సమాజం 1-30 ఉత్తమరావ్ పాటిల్: ఖయాల్ దేశ్, 1-50 తె-వా, 2-00 వాద్య సంగీత్, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 మొహరం కార్యక్రమం. 7-00 తె-వా, 7-15 అల్ఫాబచత్ గార్ యోజనా ప్రసంగము (హిందీ) సితాయుద్ధవీర్ 7-30 రేడియో వార్తావాహిని, 7-40 విరామ సంగీతం, 7-45 సుబద్ధ సంగీత్, 8-00 నాటిక (విజయవాడ నుండి రిలే), 8-30 ఆంగ్లంలో, 8-45 ఉత్తమరావ్ పాటిల్: ఖయాల్ కామోద్, 9-00 ఆం-వా, 9-15 ఉ. వా, 9-30 ఆంగ్లంలో ప్రసంగం, 9-50 హసన్ మహమూద్: కాఫ్ తరంగ్, 10-00 ఉత్తమరావ్ పాటిల్: ఖయాల్, గౌడమల్హార్, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

### హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 8-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ [7140 కిలోసై]

మ: 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 ఎ. ఎమ్. మాణిక్యశర్మ: వీణ, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా. 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె.వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 సంగీత నాటక గీతాలు, 9-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

పక్కున ఎత్తుల్లో విమానాలు ప్రయాణం చేయడానికి అవసరమయిన వాతావరణ విశేషాలు గాలి ఒత్తిడులు మున్నగునవి తెలుసుకోడానికి జరుపబడుతున్న బెలూన్ ప్రయోగాలదృశ్యం.

# కాంగో సైనికాధికారులకు వ్యతిరేకంగా కుట్ర

## మొబుటు ఆరోపణ తర్వాత లియోపాల్డువిల్లీలో భారీయెత్తున అరెస్టులు

లియోపాల్డువిల్లీ, జూన్ 19

కాంగో సైనికాధికారులకు వ్యతిరేకంగా రహస్య కుట్ర చేయబడుతుందని జనరల్ మొబుటు ప్రకటించిన ఒకరోజు తర్వాత మొన్న యిచట భారీయెత్తున అరెస్టులు జరిగాయి.

ఒకపార్టీలో తనకు, యితరకాంగో సైనికాధికారులకు విషమిచ్చి చంపుటకు లేక యెత్తుకపోవుటకు కుట్ర చేయబడిందని నిన్న జోసెఫ్ మొబుటు పేరు పేర్కొకుండా ఒక విదేశీ దౌత్యాలయంపై ఆరోపణచేశాడు.

సమితికెందిన ఒక వర్గం కాంగో జాతీయ సైన్యాన్నిగాక యువకులను పారా మిలిటరీ యూనిట్‌గా శిక్షణ నిచ్చుటకు తలపెట్టుచున్నదని, యిది తనకు వ్యతిరేకంగా చేయబడిన కుట్ర కొరకేనని మొబుటు తన ఆరోపణను నిన్న పునరుద్ఘాటించాడు.

ఈఆరోపణను పరిశోధిస్తానని డా॥ లిన్నర్ విలేఖరులతో చెప్పాడు.

తనకు వ్యతిరేకంగా యేదేశం కుట్ట చేసిందో తెలియజేయుటకు మొబుటు నిరాకరించాడు.

"నేనొక ప్రసిద్ధవ్యక్తిని, నాశనమే అగుపించిన సైన్యంలో గొప్ప సంచలనము జయలు దేరుతుంది" అన్నాడు మొబుటు.

కాంగో అధికారులకు బెల్జియంలో శిక్షణనిచ్చుటను అంతర్జాతీయ సమితి వ్యతిరేకించిందని మొన్నిచట ఒక విలేఖరుల సమావేశంలో సమితి చీఫ్ కమాండర్ జనరల్ సీన్‌మాక్విన్ తెలిపారు.

బెల్జియంలో కాంగో సైనికుల శిక్షణపథకాన్ని ప్రవేశపెట్టు విషయంలో సమితి జాప్యం చేయుచున్నదని మొన్న జనరల్ మొబుటు ప్రకటించుటవల్ల కలిగిన భేదాభిప్రాయాలను తొలగించుటకు డా॥ లిన్నర్స్ నివాసంలో కాంగో జాతీయ సైన్యాధ్యక్షులు జనరల్ మొబుటుతో జనరల్ మాక్విన్, కాంగోలోని సమితి ముఖ్య ప్రతినిధి విందుగుడిచారు. సమితితో ఒడంబడిక కుదురువరకు అధికారులకు, నాన్‌కమిషన్డు అధికారులకు బెల్జియంలో శిక్షణనిచ్చుటను కొనసాగించనున్నట్లు మొబుటుపునరుద్ఘాటించాడు

బెల్జియంలో శిక్షణ నిచ్చుటను సమితి వ్యతిరేకిస్తుందని మాక్విన్ అన్నారు. బెల్జియంలో శిక్షణనిచ్చుట సమితి పథకాల కనుగుణ్యమైనదేనా? అని ప్రశ్నించగా శిక్షణను కాంగో అధికారులు చేపట్టువరకు సమితి ఆదేశాలు యివ్వాలని జనరల్ మాక్విన్ అన్నాడు.

## ఆస్ట్రియన్ జట్టుచే ఫ్రెంట్ శిఖరారోహణ

రావల్పిండి, జూన్ 19

5 గురితో కూడిన ఆస్ట్రియన్ పర్వతారోహకుల జట్టు 7,400 మీటర్ల (దాదాపు 24,000 అడుగులు) ఎత్తుగల ఫ్రెంట్ శిఖరాన్ని అధిరోహించింది. ఈ శిఖరము కోరా కోరమ్ పర్వతాలలో యుంది. ఈ శిఖరారోహణకు 4 పర్యాయాలు యత్నించి తుదకు 5 వ పర్యాయం జూన్ 4 న సఫలత గాంచినట్లు జట్టు నాయకుడు ఇరిఫ్ వాన్‌ఫాక్ యిచటి కంపిన సందేశంలో పేర్కొనినది. ఈ జట్టు జూన్ 20 న స్కార్దూ (కాశ్మీర్)కు తిరిగి రాగలదట.

## బాలకొండ ప్రభుత్వ బేసిక్ ట్రైనింగ్ స్కూలు

నిజామాబాద్, జూన్ 19

బాలకొండలోని గవర్నమెంటు బేసిక్ ట్రైనింగుస్కూలులో ఎలిమెంటరీ, సెకండరీగ్రేడులకు సంబంధించిన కోర్సులందు శిక్షణపొందగోరు వారికి ప్రవేశము కల్పించుటకై యీ నెల 21, 22 తేదీలలో అభ్యర్థుల యింటర్వ్యూలు యేర్పాటు చేయబడినవి.

## సహకార ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు

### ప్రత్యేక సంఘం సిఫార్సులు

న్యూఢిల్లీ, జూన్ 19

వ్యవసాయోత్పత్తులను ప్రాసెసింగు చేసే సహకార సంఘాలకు పెట్టుబడులను సమకూర్చడంలో ప్రాధాన్యం చూపాలని సహకార ప్రాసెసింగు వ్యవహారాల సంఘం సిఫార్సుచేసింది.

జాతీయ సహకారోద్యమాభివృద్ధి, గిడ్డంగి వ్యవహారాల మండలి యీ సంఘాన్ని నియమించింది.

ప్రాసెసింగు యూనిట్లకు అవసరమైన పెట్టుబడులను అప్పులుగా ఇచ్చేటట్లు రాష్ట్రాల ఆర్థిక సహాయ సంస్థలను ప్రోత్సహించాలనీ, ఆ అప్పులకు రాష్ట్ర ప్రభుత్వాలు హామీ వుండాలని యీ సంఘం సూచించింది.

సహకార ప్రాసెసింగ్ యూనిట్లకు అవసరమైన యంత్రాలను జాతీయ లఘుపారిశ్రామిక సంస్థ అద్దెకొనుగోలు పద్ధతిలో సరఫరా చేయాలని యీ సంఘం సిఫార్సుచేసింది

భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పరపతిహామీ పథకాన్ని సహకార ప్రాసెసింగు యూనిట్లకు కూడా వర్తింపచేయాలని యీ సంఘం సూచించింది.

చక్కెర ఫ్యాక్టరీలుగాక యితర సహకార ప్రాసెసింగు యూనిట్లు గోదాములు కట్టుకునేందుకు ఆర్థిక సహాయం చేయాలని యీ సంఘం అభిప్రాయపడింది

ఒక నిర్దిష్టమైన గడువులోగా సహకార ప్రాసెసింగు సంఘాలు యేర్పడనప్పుడు మాత్రమే ప్రైవేటు వ్యక్తులకు లైసెన్సులివ్వాలని యీ సంఘం అభిప్రాయం.

చక్కెర ఫ్యాక్టరీలోగాక, వ్యవసాయోత్పత్తులను ప్రాసెసింగు చేసే యితర సహకార ఫాక్టరీలకు నమూనాలు తయారుచేసేపని కేంద్ర సమాజాభివృద్ధి సహకార మంత్రిత్వశాఖకే అప్పగించాలని యీ సంఘం సూచన.

స్థానిక పరిస్థితులకు అనుగుణ్యంగా ప్రాసెసింగు సౌకర్యాలను విస్తృతపరిచేందుకు నిర్దిష్టపథకాలు రూపొందించేందుకు రాష్ట్ర స్థాయిలో నూ, కేంద్ర స్థాయిలోనూ ప్రోత్సాహక మండలులు యేర్పాటు చేయాలని కూడా యీ సంఘం సిఫార్సుచేసింది.

సహకార చక్కెర ఫ్యాక్టరీకి, సహకార ప్రాసెసింగు సంఘంలో సభ్యులైన రైతులకూ మధ్యదళారులుండరాదని యీ సంఘం అభిప్రాయం.

## మహిళా నవజీవన్ మండల్ రజతోత్సవాల ముగింపు

హైద్రాబాదు, జూన్ 19

మహిళా నవజీవన్ మండల్, నవజీవన్ మల్టీపర్పస్ గరల్స్ హిందీ హైస్కూలుకు చెందిన రజతోత్సవాలకు సంబంధించిన రెండు రోజుల కార్యక్రమాలు నిన్నటితో ముగిశాయి.

నిన్న సాయంత్రం జరిగిన కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ప్రారంభిస్తూ గ్రంథ పఠన చేయుట మలవర్చుకోవాలని సలహా యిచ్చారు. వారు విద్యాసంస్థలలో విద్యా వ్యాసంగము చేయుకాలంలో సత్ప్రవర్తనతో కూడిన క్రమ శిక్షణను పాటించాలని, ఆయన హితవు చెబుతూ పరీక్షలలో యీ విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు మంచి ఫలితాలను పొందినందుకు సిబ్బందిని ప్రస్తుతించారు విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ అన్ని విద్యా సంస్థలకు పూర్తిగా సహాయము చేయుటయే రాష్ట్ర ప్రభుత్వం తన ధర్మముగా పెట్టుకొన్నదన్నారు బాలికల కొరకు పాలిటెక్నిక్ సంస్థలు ప్రారంభించబడుతున్నాయని. మైనారిటీ వర్గాల వారికి చెందిన పిల్లలకు విద్యా సౌకర్యాలు కల్పించబడతాయని ఆయన చెప్పారు.

రజతోత్సవాల సందర్భంలో నిర్వహించబడిన వివిధ పోటీలలో గెలుపొందిన వారికి శ్రీమతి దామోదరం సంజీవయ్య బహుమతి ప్రదానం చేశారు. శ్రీమతి ప్రేమలతాగుప్త సభికులకు స్వాగతం చెప్పారు.

## సింగపూర్ ప్రధాని హత్యకై కుట్ర

### పోలీస్ 11 గురిని అరెస్టు చేసిన వైనం

సింగపూర్, జూన్ 19

సింగపూర్ ప్రభుత్వానికి చెందిన ఒక మంత్రిని హత్యచేయుటకు జరిగిన కుట్రను పోలీస్ కనుగొన్నదని గత రాత్రి అధికార రీత్యా తెలిసింది. ఈ సందర్భంగా 11 గురిని అరెస్టుచేసినట్లు ఒక పోలీసు అధికారి వెల్లడించాడు.

ఎవరిని హత్యచేయుటకు యీ కుట్ర జరిగిందో యిదమిద్ధంగా తెలియక పోయినప్పటికీ ప్రధాని లీకువాన్ యిన్‌నే హత్య చేయుటకు ఉద్దేశింపబడినట్లు ఒక విశ్వసనీయ వర్గం ద్వారా తెలిసింది.


# నోటీసు

సమస్త జనులకు యింటిలిజన్సు లియచేయ మేమనగా నా క్లయింట్ శ్రీ కె. లక్ష్మీనారాయణగారు హైద్రాబాదు, చిక్కడపల్లిలో వుండబడి నెం. 1-6-959 గల ఇంటిని పోలా మల్లయ్య భార్యయగు నాగ లక్ష్మమ్మ, పోలా చంద్రయ్య భార్య రాములమ్మల్లాగ్గి వద్ద నుండి ఖరీదు చేయుటకు గాను ఎకరారునామా వ్రాసికొనియున్నాడు. కాబట్టి సదరు ఇంటి యందు యెవరికైనా యేవిధమైన హక్కు ఆక్షేపణలు వున్నను, యీ క్రింది అడ్రసుకు ఒక వారం రోజులలోగా తెలియపరుచుకోవలయును. అట్లు తెలుపని పక్షాన యెవ్వరికిన్ని యిట్టి హక్కున్నూ లేదని యెంచి జాబితా ప్రకారం బయనామా వ్రాయించుకోబడును. అటుపిమ్మట ఎట్టి ఆక్షేపణలు చెల్లవేరవు.

కాయికుటీర్,
న్యూ నారాయణగూడ,
హైద్రాబాద్ (ఆం. ప్ర.)

డా॥ కె. వి. సుబ్బారాయుడు,
(అడ్వొకేట్)

# 14 వ సంయుక్త వారం!

జెమినీ వారి

# ఘుంఘట్

(హిందీ)

తా: వీనారాయ్, ఆపాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయలాల్, మినో ముంతాజ్.

బసంత్ - హైద్రాబాద్
(కాచిగూడ బస్‌స్టాండ్ వద్ద)

ప్రతి రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

నేటి రాత్రి నేటి రాత్రి

సిందూర్ పిక్చర్స్ సమర్పించు...

# ఎవరుదొంగ?

తా: బి. సరోజాదేవి, ఉదయకుమార్, వీరప్ప, రాజగోపాల్.

దర్శకత్వం: ఎమ్. ఎ. తిరుముగం.

సంగీతం: కె. వి. మహాదేవన్.

ప్రభాత్ హైద్రాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్. శ్రీనివాస్ వరంగల్.

ఆటలు: 6-0, 9-30

(Nima) —ఉదయశ్రీ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

మద్రాసు సినీ లేబరేటరీ సమర్పించు

జూపిటర్స్:

# కత్తి పట్టిన రైతు

తా: ఎమ్. జి. రామ్‌చంద్రన్, పద్మిని, రాజసులోచన, నంబియార్, తంగవేలు, ఎం. సరోజ, టి. మధురం

కమల్ రాజరాజేశ్వరి
హైద్రాబాద్. వరంగల్.

ఆటలు: 2-30, 6-00, 9-30 గం

23-6-61 అజంతా
సికింద్రాబాద్

(Nima) అన్న పూర్ణా పిక్చర్స్ విడుదల.

# విజయవంతమైన 46 వ వారం!

భారతాధ్యక్షుని బహుమతి పొందిన ఉత్తమ హిందీ చిత్రం నూతనముగా 8,000 అడుగుల వార్తా ఫిలిమ్ సూపబడుచున్నది.

"ఏ ఇషక్ యే దునియా వాలే పేజార్ కి జాతీ కర్తే హై"

కె. ఆసిఫ్ స్ మొగల్-ఎ-ఆజం



ప్యాలెస్ హైద్రాబాదు.

ప్రతిరోజు 3 ఆటలు: 1-45, 5-45 మరియు 9-30 గం:

(Balar) —జెమినీ విడుదల.

# మీరు మీబట్టలను చూచి గర్వించగలరు

## "డెట్"తో ఉతుకబడినవి




- "డెట్"తో ఉతుకబడిన వస్త్రములు శాంతివంతముగా కన్పించును. "డెట్"లో శుభ్రపరచుటకుగాను అపారమైన గుణములు మీయొక్క వస్త్రములకు క్రొత్త దనమును జమకూర్చును.
- "డెట్"తో ఉతుకబడిన వస్త్రములు స్వచ్ఛమైన, తెల్లనివిగా కన్పించును. "డెట్"లో క్షారము ఉనికి మరి మిగిలే గుణం ఉంటుంది. "డెట్" వస్త్రములను మన్ని లేకుండా పరిశుభ్రముగా ఉతకును, మరియు తెల్లనివస్త్రములను మరింత తెల్లనివిగాచేయును.
- గృహ వినియోగములో మీ బట్టలను ఉతకండి. — అది "డెట్"తో "డెట్" లక్ష్మములను భద్రపరచి మరియు కలకాలము జలములో చక్కగా ఉంచును, మరియు ఇది సమృద్ధిగాగల నురగ నిచ్చును. "డెట్" లక్ష్మ ఉపయోగించిన వస్త్రములకు నమస్కారము. ఎందుకనగా, అట్టి లక్ష్మము, తేమాన్నగాని ఉపయోగించి, తెల్లనివి లేక రంగుపత్రములుగాని.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి.

# 6 వ వారం!

గీతా పిక్చర్స్

# ఋష్యశృంగ

(తెలుగు)

చిత్రా సికింద్రాబాద్. రీగల్ హైదరాబాద్. లక్ష్మి వరంగల్

ఆటలు: 6-00 మరియు 9-30.

—శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

## రావలయును

జెంట్స్ మరియు లేడీస్ పని బాగుగా తెలిసిన దర్జీలు.

మేనేజర్,
రామ్ డ్రెసెస్,
ఆజమాబాద్,
ఇండస్ట్రియల్ ఏరియా.

ను కలుసుకోండి.

.A A.

## నగర వార్తలు

### స్వర్గీయ ఖాసాసు సుఖేలా నికేతన్ శ్రద్ధాంజలి

ప్రముఖ సాహితీ, సాంస్కృతిక సంస్థ "సుఖేలా నికేతన్" తరపున శ్రీ ఎస్.వి. రమణారావు ఇలా వ్రాస్తున్నారు.

"సుప్రసిద్ధ పత్రికా సంపాదకుడు ప్రఖ్యాత రచయిత శ్రీ ఖాసా సుబ్బారావు గారి మరణవార్త విని సుఖేలా నికేతన్ సభ్యులు గాఢ సంతాపం చెందారు. శ్రీసుబ్బారావు గారి కుటుంబానికి సుఖేలా నికేతన్ తన సానుభూతి తెలుపుతున్నది. భారత పత్రికా రంగం ఒక మహోరచయితను కోల్పోయింది. శ్రీఖాసా పత్రికా రచనలో క్రొత్త పరవడిని పెట్టారు. ఆయన దేశానికీ, పత్రికా రంగానికీ చేసిన అమూల్య సేవ ఎన్నటికీ మరువరానిది. ఆయన ఆంధ్రికు శాపఉం మన అదృష్టం. అందుకనే ఆయన నిర్యాణం మనకు మరింత సంతాపకరం."

### సామూహిక ప్రార్థనాసమావేశం

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ సభ్యుడు శ్రీ బాబూరావు మొన్న నాంపల్లిలోని లక్ష్మీనగర్ లో ఒకసామూహిక ప్రార్థన సమావేశాన్ని జరిపారు. దానిలో శ్రీ ఎన్.బాలసుందరదాసు జీవితంలో యెదురు అయ్యే సమస్యలను పరిష్కరించుకొనుటకు గాంధేయసిద్ధాంతములుగా పేరు పొందిన సత్యము అహింసలే శరణ్యములై వున్నాయన్నారు. శ్రీహెచ్. మల్లయ్యపిల్లలవ్యక్తిత్వంగురించిప్రసంగించారు. శ్రీముత్యయ్య ముదిరాజ్ వందన సమర్పణచేశారు. ఈనెల 25 న తురోప్రార్థనా సమావేశం హుమాయూన్ నగర్ లోజరుగుతుందట.

### డాక్టర్ చెన్నారెడ్డికి గవర్నర్ పరామర్శ

రాష్ట్రగవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ మొన్న డాక్టర్ యం.చెన్నారెడ్డి యింటికివెళ్లి పెద్దకుమారుడు శ్రీకృష్ణారెడ్డి మృతివల్ల విచారంలో మునిగివున్న ఆయన కుటుంబాన్ని పరామర్శించి వచ్చారు.

కృష్ణారెడ్డి మరణంతట్ల సంతాపం తెలుపుతూ సానుభూతి సందేశాలు పంపినవారందరికి తమ కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీచెన్నారెడ్డి ఒక ప్రకటన చేశారు.

## తెలుగు-హిందీ సాహిత్యపరిషత్తు నూతన కార్యవర్గం

హైద్రాబాద్, జూన్ 19

జూన్ 18వ తేది ఆదివారము ఉదయము 10 గంటలకు వివేకవర్ధని కాలేజి, హైద్రాబాదులో తెలుగు హిందీ సాహిత్యపరిషత్తు సర్వసభ్య సమావేశము జరిగెను. ఉస్మానియా విశ్వవిద్యాలయము సంస్కృతశాఖాధ్యక్షులు డాక్టరు ఆర్యేంద్రశర్మ అధ్యక్షత వహించిరి. పరిషత్తు అడ్హాక్ కమిటీకి సమావేశకర్తగా పని చేసిన శ్రీ వేమూరి ఆంజనేయశర్మ కార్యనివేదికను సమర్పించిరి. పరిషత్తు కార్యవర్గము ఎన్నిక జరిగెను. శ్రీ గోపాలరావు ఎక్బోటే అధ్యక్షులు శ్రీ యల్. యన్. గుప్త, ఉపాధ్యక్షులు శ్రీ ఎర్రం సత్యనారాయణ శోశాధ్యక్షులు శ్రీ వేమూరి ఆంజనేయశర్మ ప్రధానకార్యదర్శి శ్రీకృష్ణ వల్లభదవే సహాయక కార్యదర్శి శ్రీ దాశరథి నారాయణరెడ్డి పెమ్మరాజు వెంకట్రావు బోతుకూచి సాంబశివరావు డాక్టరు ఆర్యేంద్రశర్మ డాక్టరు రామనిరంజనపాండే, డాక్టరు శ్రీ రామశర్మ రామకృష్ణఘూత్, మాధేకర్ బాలచంద్ర కహాళికర్, ఆర్. యం. జోషి కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైరి. శ్రీఆంజనేయశర్మ వందన సమర్పణతో సమావేశము ముగిసినది.

### కొన్ని ఆహార పదార్థాల విక్రయానికి లైసెన్సులు

హైద్రాబాద్, జూన్ 19

1955 వ సంవత్సరపు ఆహార కల్తి నిరోధక నియమావళి క్రింద దిగువ పేర్కొన్న ఆహార పదార్థాలను లైసెన్సు లేకుండా తయారు చేయడం, విక్రయించడం, నిలువచేసి వుంచడం, పంపిణీ చేయడంలేదా అమ్మకానికై ప్రదర్శించడాన్ని ప్రభుత్వం నిషేధించింది:-

తృణధాన్యాలు కాయధాన్యాలు పక్కలు, గంజి, సంబారములు, బెల్లం, భక్ష్యనీయమైన కొవ్వుపదార్థాలు, తేనె, కొబ్బరి, కాఫీ, టీ, ఐస్ కాండీస్, ఆహారపదార్థాలలో కలుపు రంగులు, ఆహార వస్తువులను జాగ్రత్తపరుచుటకు ఉపయోగించు పదార్థాలు, పిండ్లు, మసాల, ఇంగువ, చెఱకు గుజ్జు, చక్కెర, మిఠాయి పదార్థాలు, చికోరి, ఐస్ క్రీమ్, తయారుచేసిన ఆహార పదార్థాలు, రుచికొరకు ఆహారపదార్థాలలో వేసే వస్తువులు.

## గాంధీజీ విగ్రహ ప్రతిష్ఠ

### సిర్పూర్ లో శ్రీ జె-వి-నరసింగరావుచే

నిజామాబాద్, జూన్ 19

నిజామాబాద్ సమీపమున నున్న సిర్పూర్ గ్రామంలో జూన్ 17 న గాంధి విగ్రహప్రతిష్ఠాపన మాజీమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు చేశారు. గ్రామ పంచాయతి అధ్యక్షులు మరియు సమితి అధ్యక్షులయిన శ్రీ నర్సింగరావు స్వాగతమిచ్చిన పిదప మాజీమంత్రి శ్రీ జె వి. నర్సింగరావు మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె.వి. గంగాధర్ లను గ్రామంలో ఊరేగింపు తీయబడినది. పైన పేర్కొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె వి. గంగాధర్ అధ్యక్షత వహించారు. శ్రీ నర్సింగరావు గాంధి జీవితచరిత్ర గురించి వివరముగా చెప్పారు. గ్రామములో గాంధి విగ్రహమును ప్రతిష్ఠాపన చేశారని సంతోషించక గాంధి సూచించిన సూత్రములను దృష్టిలో పెట్టుకొనినప్పుడు యీ గ్రామస్తులందరు విజయమైన గాంధివాదులని చెప్పవచ్చునని ఆయన తమ ప్రసంగములో పేర్కొన్నారు.

తర్వాత శ్రీ రంగారెడ్డి సభలో ప్రసంగించారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. రెడ్డి వచ్చే జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్ కు ఓటువేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ రాజేశ్వర్ గౌడు శ్రీఅన్నయం. పి. (ఆదిలాబాదు) శ్రీ రామకోటేశ్వరరావు, కె. వి గంగాధర్ లు మాట్లాడిన తరువాత స్థానిక పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ నరసింగరావు వందన సమర్పణ చేశారు.

### కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలసమావేశము జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల అధ్యక్షతనములో మొన్న నిజామాబాదులో జరిగినది. ఇందులో ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి వచ్చే జనరల్ ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలు గట్టిగా పనిచేసి ఐక్యముగా యుండి కాంగ్రెస్ను గెలిపించవలయునని చెప్పారని తెలియచున్నది.

### పాఠశాల వార్షికోత్సవం

నిజామాబాదులోని వైశ్య పాఠశాలవార్షికోత్సవం యీనెల25న శ్రీ అమ్మినబోలు రాజయ్య అధ్యక్షతన జరుగుతుంది. శ్రీ దివాకర్ల వేంకటావధాని కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

నిజామాబాద్ పట్టణములో నున్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గాంధిచౌక్ లో సమావేశమై ఒక ఊరేగింపుతో పట్టణముఖ్యవీధులగుండా తిరిగారు. జిల్లాలోని మొత్తం ప్రాథమికపాఠశాలలలో ప్రాథమిక నిర్బంధ విద్య వారోత్సవం కడువైభవముగా జరిగినదని పలుగ్రామంలనుండివార్తలు చేరాయి.

(మా. వి)

## సిర్పూరులో పాఠశాల ప్రారంభోత్సవము

### ఉపముఖ్య మంత్రి శ్రీ కె- వి- రంగారెడ్డిచే

(మా. వి.)

నిజామాబాద్, జూన్ 19

సిర్పూరు గ్రామములో జూన్ 17న సాయంత్రం ఉప ముఖ్యమంత్రి శ్రీ రంగారెడ్డి ప్రారంభోత్సవము చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. వి. గంగాధర్ అధ్యక్షత వహించారు. శ్రీ కె. వి. రంగారెడ్డి చేసిన ప్రసంగంలో ప్రాథమిక నిర్బంధ విద్యను గట్టిగా అమలు పరచుటకు ప్రభుత్వము నిశ్చయించిన దని ప్రభుత్వము మూడవపథకాలలో ప్రతి చిన్న గ్రామములో పాఠశాల పెట్టుటకు పూనుకొన్నదని చెప్పారు. శ్రీ రంగారెడ్డి యం. యల్. ఏ పలువురు ప్రముఖులు ఉపన్యసించారు.

### ఉపముఖ్య మంత్రికి విద్యార్థుల మెమోరాండం

నిజామాబాదుకు జూన్ 17న ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి రంగారెడ్డి రాక సందర్భముగా స్థానిక మల్టిపర్పస్ విద్యార్థి బృందము మంత్రికి ఒక వినతిపత్రము సమర్పించారు ఇందులో మార్చిలో జరిగిన పరీక్షకు హాజరైన వారిలో 52 మంది విద్యార్థుల ఫలితాలు ఆపివేయబడినవని, యీ ఫలితాలను తొందరగ ప్రకటించబడేలా చేయవలసినదిగా కోరబడినది.

## భారతదేశంలోని పోర్చుగీస్ లంకలు

### సత్వర విముక్తికై కేంద్రానికి అభ్యర్థన

బెల్గామ్, జూన్ 19

గతరాత్రి ఇక్కడజరిగిన బహిరంగ సభలో భారతదేశములోని పోర్చుగీస్ లంకల సత్వర విముక్తికి భారత ప్రభుత్వం గట్టికృషి చేయాలని ఇంతకాలం కోవా విషయమై అనుసరిస్తున్న తన విధానాన్నిమార్చుకోవాలని కోరుతూ ఒక తీర్మానం ఆమోదింపబడినది.

## ఎగుమతి, దిగుమతి విధానాల సమీక్ష

### మొదలియార్ సంఘంచే ప్రశ్నావళి జారీ

న్యూఢిల్లీ, జూన్ 19

భారత ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ నెలకొల్పిన ఎగుమతులు, దిగుమతుల విధానాలసమీక్షా సంఘం ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం ఒకప్రశ్నావళిని సిద్ధపరచింది. శ్రీ ఎ. రామస్వామి మొదలియార్ యీసంఘానికి అధ్యక్షులు.

ఈప్రశ్నావళిని వాణిజ్యమండళ్ళు, వర్తక సంఘాలు, ప్రభుత్వశాఖలు, అధికార అనధికార సంస్థలకు పంపబడుతున్నది. ఈప్రశ్నావళికి సమాధానాలు 1961 జులై 31వ తేదిలోగా పంపాలి. ఆప్రశ్నావళిపై అభిప్రాయాలుతెలియజేయదలిచిన సంస్థలు, వ్యక్తులు న్యూఢిల్లీలో సహ ఉద్యోగకార్యదర్శిలోగల ఆసంఘము కార్యదర్శికాలయానికి వ్రాసి ప్రశ్నావళి ప్రతులను తెప్పించుకోవచ్చును.

శ్రీరామస్వామి మొదలియార్, ఆసంఘం సభ్యులు. సెప్టెంబరు అక్టోబరు నెలలలో దేశంలోని ప్రధాన నగరాలను సందర్శించి మూజువాణీ సాక్ష్యాన్ని సేకరిస్తారు. ఈసంవత్సరం ఆఖరుకు యీసంఘంవారు నివేదికను సిద్ధం చేయగలరు.

## గోవా ప్రజల్లో చైతన్యం కల్గించాలి

### శ్రీమతి అరుణాసఫలీ విజ్ఞప్తి

బెల్గాం, జూన్ 19

గోవాలో తమకున్న పలుకుబడిని వినియోగించి అచటప్రజాచైతన్యాన్ని కల్గించుటకు ప్రయత్నించాలని నిన్న యిచట గోవా వారి సమావేశంలో మాట్లాడుచు గోవావిముక్తి జాతీయ ఉద్యమఅధ్యక్షురాలు శ్రీమతి అరుణ ఆసఫలి కోరింది.

అంతకుక్రితం గోవాసరిహద్దునందలి బండాలో ఘనస్వాగత మివ్వబడిన శ్రీమతి ఆసఫలి సభలో మాట్లాడిన ఉపన్యసిస్తూ పోర్చుగీసులు అంతట, ప్రత్యేకంగా అంగోలాలో తీవ్ర వ్యతిరేకతకు గురయ్యారని, గోవావిముక్తికి భారతీయులు తమకు చేతనైనదంతా చేయుటకు యిది అనువైన సమయమని ఆమె అన్నది.

## ఈశాన్య సరిహద్దు ప్రాంతం

### 12రోజులపాటు కేంద్రమంత్రి గోపాలరెడ్డి పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 19

భారత ఈశాన్యసరిహద్దు ప్రాంతాలలో కేంద్ర పబ్లిక్ డిపార్టుమెంటు వారు నిర్మించిన రోడ్ల పరిశీలనకు కేంద్రపనులు, గృహవసతి పరఫరా శాఖల మంత్రి డా॥ వి. గోపాలరెడ్డి జూన్, జులై నెలలో 12రోజులపర్యటనను జరుపనలరు. ఈప్రాంతంలో 220మైళ్ల రోడ్లను, కొన్ని బ్రిడ్జీలను సైన్యం సహాయంతో నిర్మించడం జరిగింది. ఈప్రాంతం పశ్చిమబెంగాల్, సిక్కిం పరిహద్దులలో కలదు.

## కాసామృతికి వరంగల్ విలేఖరుల సంతాపం

వరంగల్, జూన్ 19

వరంగల్ విలేఖరుల సంఘము నిన్నిచట సమావేశమై శ్రీ కాసా సుబ్బారావు మృతిపట్ల తమ సంతాపాన్ని వెలిబుచ్చింది.

వరంగల్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా॥ లక్ష్మీనారాయణ సమావేశమున కధ్యక్షత వహించారు.

కాసా సుబ్బారావు నిర్భయుడైన స్వతంత్రస్వభావంగల పత్రికా రచయిత అని, ఆయన మరణంవల్ల తీరని లోటు కలిగిందని యీ సమావేశంలో ఒక తీర్మానం చేయబడింది. సుబ్బారావు కుటుంబానికి యీ సమావేశం తమ సానుభూతిని కూడ తెలిపింది.

### కేంద్ర వ్యవసాయమంత్రికి స్వల్పమైన కారుప్రమాదం

నాగపూర్, జూన్ 19

రాందానుండి జాబోడాకు కేంద్ర వ్యవసాయమంత్రి పంజాబ్ రావుదేశ్ముఖ్ ఆతిథ్యార్థ మహాప్ట్రి గ్రామీణ అభివృద్ధి మంత్రి బలవంతరావుగాఢీ వెళ్ళుచుండగా వారికి కారు రోడ్డు ప్రక్కనగల కాలువలోపడి గాయాలకు గురిఅయినారు.

## వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, జూన్ 19

| | |
|---|---|
| బంగారము | 140-70 |
| ఆర్నోక్ చీపులు | 141-00 |
| సవరన్ | 95-00 |
| వెండి 100 తు. | 285-00 2-40 |
| చిల్లర | |

(2 వ పేజి తరువాయి)

### చలం ప్రసంగం

మహాకవి చలంగారు యిలాప్రసంగించారు:

"నలభై ఐదు సంవత్సరాల నుండి వ్రాస్తున్నాను. ప్రతి సంవత్సరమూ పుస్తకాలు అచ్చవుతున్నాయి. నాజీవితములో ఇదే మొట్టమొదట సన్మానము. కనుక యిది చాల విలువైనది. మిత్రుడు ఒక్కడైతే శత్రువులు వందమంది. అర్ధరాత్రిలో రహస్యముగావచ్చి నాకు మిత్రులమనే వారు సన్మానాలు చేసే వారిని చేయించుకొనే వారిని తిట్టేవాడిని. ఈనాడా తిట్టేశక్తి పోయినది. ఆధ్యాత్మిక సాధనలో నన్ను ఈశ్వరునికి అర్పించుకొన్నాను.

సన్మానము నాకు యిష్టము లేదు. సభా జాబు వ్రాస్తే ఈశ్వరుడు సన్మానాన్ని చేయించుకోమన్నారు. ఎదురు చెప్పలేదు. ఆధ్యాత్మికత తెలిసిన వారు వెనక్కిచూస్తే అనేక సంగతులు కనబడతాయి. పెద్దయ్యేకొద్దీ కలతపెట్టే సంగతులు కన్పిస్తాయి. మామూలు దృష్టిగలవారిని యెందుకు వచ్చాయనుకొంటారు. ఆధ్యాత్మిక దృష్టితో ఆ మహోన్నత శిఖరం నుండి చూస్తే ప్రతి సంఘటనా ఆ సమయానికి తగ్గట్టే జరిగిందను కొంటాము. ఇదంతా ఒక సంగీతము. అవస్వరాలుగా కన్పిస్తాయి. ఆధ్యాత్మిక దృష్టితో చూస్తే అన్నీ సువ్వరాలుగా కనిపిస్తాయి. టాగూరు నిన్ను గూర్చి పాడటానికే వచ్చానని అంటాడు. నా సాహిత్యము మాట. వేపచెట్టు నుండి చేదు రావచ్చు. మామిడిచెట్టు నుండి తియ్యని పండు రావచ్చు. ఏదయినా నా జీవితము ఎట్లా నడిచిందో సాహిత్యము అట్లా సాగింది. అది నా జీవిత సారము. దాని ప్రయోజనమంతా నన్ను అరుణాచలానికి తీసుకరావడమే? సత్యాన్వేషణ నా సాహిత్యములో ప్రతిబింబిస్తుంది. ఈశ్వరునిలో నమ్మకముతో వ్రాసినవి, సందేహముతో వ్రాసినవి, ప్రతివారితో ధిక్కరించి పోట్లాడి తగాదాలు పెట్టి వ్రాసినవీ ఉన్నవి. ఈనాడు ఆన్వేషణలో ఉన్నాను. ఈ ప్రయత్నమంతా నన్ను అరుణాచలానికి తీసుకరావడానికై. ఇవన్నీ జరుగకపోతే నేను రాలేనేమో. చాలమంది వచ్చారు. అది వేరు. నా జీవిత పద్ధతి యిట్లా గడిచింది. ఆధ్యాత్మికాన్ని చాలమంది సందేహిస్తారు. నేనూ సందేహించాను. ఉన్నదనడాని కంటే లేదని చెప్పిన రోజులే ఎక్కువ. అనుభవానికి రానిదే చెప్పరాదు. ఆస్తికుడిలో ఎక్కువ నాస్తికత్వము చూశాను. అతని ఈశ్వరుడెలాటి వాడో అనుకొనే వాడిని. లేదనే వాడికి తపన. ఆస్తికుడు రాయిమల్లేఉండి చనిపోవచ్చు. స్వల్పముగా ప్రశ్నించే నాస్తికుడి కంటే ఆస్తికుడి నేమీ తెలియదు. యోచిస్తే చిక్కేదికాదు. ఈశ్వరుడొక అనుభవము.

మనసులో తర్కించినా హేతువాదము చేసినా లేదు అనిగాని ఉన్నాడనిగాని నిర్ధారణ చేయలేడు. ముక్కుమీద పరమాన్నము పోసినా రుచి తెలియనట్లే మనసు ఈశ్వరుని గూర్చి తెలుసుకోజాలదు. మనసు కెయెక్కువ గర్వం పట్టింది. ఈశ్వరుడొక అనుభవము. రవ్వంత అనుభవించినా చాలు. మళ్ళీ ఎవరు చెప్పినా లేదన్నా నమ్మరు. రుచి చూచితే సందేహము లేదు. అదే అనుభవము. ఆయనుభవము తక్కువయినందున ఈశ్వరుడు లేడంటారు.

వారి అనుభవంలో అందలేదు. మనస్సు, కళ్ళు కనిపెట్టలేవు. హృదయం మూసుకపోయింది. భగవాన్ వద్దకు ఎందుకు వెళ్ళలేమంటే జీవితం బాటకు గోడ అడ్డం ఉంది. మృత్యువనే తలుపు ఉంది. అలాంటి తలుపును భగవాన్ తెరిచారు. భగవానుని పట్టుకున్నాను. తలుపుతెరిస్తే చాలు, ఒక్కసారి తొంగి చూస్తే చాలు. ఆ తలుపును యెలా తీయాలనే తపన ఉంటుంది. ఒక్కసారి అనుభవించిన మనిషి ఎన్నడూ వదలడు. మేము చూశాము. తెలుసు అన్న వారిమాటలు అర్థంకావు. భగవాన్ వద్దకు వచ్చిన వారికెందరికి హృదయాలు తెరువబడినవి. గడియలు తియ్యాలంటే త్రుప్పుబట్టి విగిసినాయి. వాళ్ళు ఎన్ని ప్రశ్నలు వేసినా భగవాన్ మౌనముగాఉండేవారు. వైనిన్ వేదాంతి వచ్చాడు. కళ్లు మూసుకొని ఉండే మూడుగంటలు ఉన్నాడు. కళ్లు తెరువలేదు భగవాన్. చివరికి మూడు గంటలు చెప్పామనగా అన్నారు భగవాన్. నిశ్శబ్దం, ఈశ్వర స్వరూపం. మౌనములో నిశ్శబ్దంలో చెపుతారు. శబ్దంలో దించగానే యెన్నో పొరలక్రిందికి వెళ్ళిపోతాము. చూస్తున్నది అనుభవిస్తున్నది అంతా ఈశ్వరుడని అన్నారు టాగూరు. నీటికి పెదవికి మధ్యఈశ్వరుడున్నాడన్నారు. కావ్యకంఠ గణపతిశాస్త్రి గారు. ప్రజలకు సృష్టిని చూచి, వెన్నెలను చూచి ఆనందించే శక్తిపోయింది.

సినిమాలలో వెన్నెలచూచి ప్రకృతికి దూరమయిన ఆనందాన్ని అనుభవిస్తున్నారు. ఆనందం కావాలంటే ఆకాశమో చెట్లో పిల్లలో కన్పించాలి. ఏదీ లేకుండా అనుభవించే ఆనందమే ఈశ్వరుడు. మలినమయిన మనస్సులతో ఈశ్వరుని సమీపించలేక పోతున్నారు. లోపించినదంతా అనుభవమే అందుకే గురువును ఆశ్రయించ వలసి వస్తున్నది. ఎప్పటికయినా మనోనేత్రాలు తెరుచుకుంటాయి. అది గుర్తించకపోతే ఎక్కడ మొక్కినా ఏదిచేసినా రారు. సాహిత్యాన్ని ఈ స్థితికి ముడిపెట్టాము.

నాపాటల ప్రవాహం నీ కాళ్ళను తాకితేగాని అవి పాటలేకావు అని అన్నారు టాగూరు. నాకూ అంతే పదకొండు సంవత్సరాల క్రితం ఈ ఊరికి వచ్చాను. నాకొక్క మిత్రుడే మిగిలాడు. ఈశ్వరుడు సాలీస్ కు ప్రత్యక్షమయినాడు. పదేండ్ల నుండి ఈశ్వరుడు నడుపుతున్నాడు. అందరూ నాకు మిత్రులే, ఇంక నాకీ సాహిత్యంతో పనిలేదనుకొన్నాను. పుస్తకాలన్నీ అక్కడే వదిలేశాను. వ్రాత ప్రతులన్నీ తగలబెట్టివచ్చాను. ఉత్తరాలు కూడా వ్రాయకుండా మూలకూచుండామనుకొన్నాను.

ఈశ్వరుడుసాక్షాత్కరించిన వెనుక నేను వదిలిపెట్టినవన్నీ నాదగ్గరికే వచ్చాయి. మీరంతా ఈశ్వర స్వరూపమే

మీరు ప్రేమతో ఒకహృదయాన్ని లాగితే మిమ్ముల్ని ప్రేమిస్తారు-నన్ను ఎరుగనివారూ వచ్చారు, ఎందుకు వచ్చారో! మళ్ళీ మాయలో పడవేయడానికిగాదు. అన్నిరూపాలలో ఈశ్వరుడు కన్పిస్తున్నాడు.

పొగిడాను. తిట్టాను వద్దనుకొన్నా ఉత్తరాలు, మనుష్యులు వస్తున్నారు. ఎంతచేసినా దానివెనుక ఒక కోరిక ఉంటుంది. ఆ కోరిక మనల్ని బాధపెడుతుంది. నేను సత్యం వ్రాస్తున్నానన్ను తిట్టారనుకొన్నాను. ఆ కోరిక రూపం ఆ మలినం పోయినపుడు ఏది వద్దనుకొన్నా మోక్షమన్నీ వస్తాయి. మళ్ళీ నాకు ఆస్తులు వస్తున్నారు. మీరయినా ఎవరయినా అందరూ ఆస్తులు వస్తున్నారు. ఈ సన్మానము ఈశ్వరుడే చేయించాడు".

కె. సభా ఉత్సవ ప్రారంభములో మహాకవికి అందరినీ పరిచయం చేసి సన్మానం జరిగిన వెనుక సభలో పాల్గొన్న వారందరికీ శారదా పీఠం తరపున కృతజ్ఞతాభి నందనలు తెలిపాడు.


భాగ్యలక్ష్మి నారాయణలు

మెసర్స్ కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్ గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైద్రాబాద్, జూన్ 19
(క్వింటల్ ధరలు)

| | |
|---|---|
| క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు | |
| పాలకుర్లు బియ్యం | 58-00 61-50 |
| గుజ్జులు ,, | 61-50 63-50 |
| నెం. 19 నెంబర్లు | 58-00 63-00 |
| దొడ్డు బియ్యం | 55-00 57-00 |
| గర్కలు | 52-00 55-00 |
| నానకరాంలు | 61-00 63-00 |
| బంగారుతీగెలు | 63-50 65-50 |
| గొల్లెబియ్యం | 52-00 53-00 |
| 24 నెంబర్లు | 64-00 66-50 |
| ఎస్. కె. కె. బియ్యం | 64-00 66-00 |
| కొత్తసాంబర్లు | 67-00 74-50 |
| పాతసాంబర్లు | 68-00 77-00 |
| కుసుమబియ్యం | 60-00 62-50 |
| పచ్చజొన్నలు | 85-00 86-00 |
| చట్టిజొన్నలు | 93-00 96-00 |
| తెల్లజొన్నలు | 38-00 40-00 |
| పసుపు | 115-00 120-00 |
| కందులు పెద్దవి | 43-00 44-00 |
| కందులు చిన్నవి | 86-00 89-00 |
| మినుములు | 55-00 60-00 |
| సెనగలు | 45-00 47-50 |
| పెసలు | 54-00 61-00 |
| పులపలు | 86-00 87-00 |
| బెల్లం | 24-00 46-00 |
| మిరపకాయలు | 100-00 130-00 |
| చింతపండు | 75-00 90-00 |
| వుల్లిగడ్డ | 14-00 17-50 |
| యెల్లిగడ్డ | 46-00 65-00 |
| తెల్ల నువ్వులు | 130-00 145-00 |
| ఆముదాలు | 87-00 88-80 |
| దనియాలు | 82 00 92 00 |
| కుసుమలు | 53-00 56-50 |
| యిలాతిపల్కు పెద్దది | 114-00 118-00 |
| యిలాతిపల్కు సం॥కి | 82-00 91-00 |
| బన్ సిగోధుమలు | 54-00 60-00 |
| శర్బతి గోధుమలు | 48-00 54-00 |
| పత్తిగింజలు | 33-00 37-50 |
| కందిపప్పు | 58-00 60-00 |
| కందిపప్పు చిన్నది | 51-00 53-00 |
| సెనగపప్పు | 50-00 56-00 |
| మినుపపప్పు | 74-00 75-00 |
| పెసరపప్పు | 74-00 78-00 |
| పల్కునూనె 10 కిలో | 22-19 22-25 |
| కల్లుపిండి | 26-00 26-25 |
| అనుములు | 36-00 39-50 |

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులుప పవచ్చును తెప్పించుకోవచ్చును.


### ఆర్.టి.సి. కాలనీ సంక్షేమ సంఘం తరపున శ్రీయుతులు సి. వి. దొరైస్వామి, జి. నాగేశ్వరరావు, డి.ఆర్. స్వామి హైద్రాబాద్ మేయరును కలుసుకొని కాలనీ వాసులు యెదుర్కొంటున్న యిబ్బందులను పేర్కొంటూ ఒక మెమొరాండాన్ని అందజేశారని తెలుస్తున్నది.

## వాగ్దేవి కోసం గత నవంబరునుండి పడిఉన్న దరఖాస్తులు

### విజయవాడ డివిజన్ లో 31 వేల వరకూ పేరుకొన్నాయట

హైదరాబాదు, జూన్ 19

ఆంధ్రప్రదేశ్ నుండి బియ్యం ఎగుమతికి వాగ్దేవి సప్లయికై విజయవాడ డివిజన్ లో పెట్టుకొనబడిన దరఖాస్తులు 31 వేల వరకూ గత నవంబరు నుండి పడిఉన్నాయని రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. రోశయ్య నేడిక్కడ వెల్లడించారు. దరఖాస్తులిక నమోదు చేసుకోవడంని అధికారులుత్తర్వులుచేసిఉండకపోతే ఆ పరిష్కారము కాని దరఖాస్తుల సంఖ్య 50 వేలకు పెరిగేదని కూడా ఆయన అన్నారు.

ఈ వాగ్దేవి సప్లయి విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కేంద్రాన్ని మరింత గట్టిగా అడగాలని శ్రీ రోశయ్య కోరారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి చూపుతున్న సానుభూతి కాయన హర్షం వెల్లడించారు.

వాగ్దేవి సప్లయిని సాధించడానికై శ్రీ రోశయ్య రేపు ఢిల్లీకి బయలుదేరనున్నారు. .....

## డా॥ కృష్ణన్‌కు ఉపరాష్ట్రపతి జోహార్లు

న్యూఢిల్లీ, జూన్ 19

కీర్తిశేషులు డాక్టర్ కె. ఎస్. కృష్ణన్, వైజ్ఞానిక, ఆధ్యాత్మికవాదిగా సత్యాన్వేషణ చేయుటకై జీవితాంతము కృషిచేసిన ఆదర్శవ్యక్తి అని ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ పేర్కొంటూ ఆయనకుజోహార్లు అర్పించారు.

ప్రముఖ విజ్ఞాన శాస్త్రవేత్త డా॥ వి.ఎస్. కృష్ణన్ మృతికి సంతాపం తెలుపుటకై ఢిల్లీలోని దక్షిణ భారత సాంఘిక సాంస్కృతిక సంస్థల ఆధ్వర్యాన జరిగిన సానుభూతి సభలో ఉపరాష్ట్రపతి ప్రసంగించారు. తర్వాత వివిధ సంస్థలకు చెందిన ప్రముఖులు డా॥ కృష్ణన్‌కు తమ నివాళులర్పించారు. అనంతరం సభలో సానుభూతి తీర్మానము చేయబడినది. .....

## అస్సాం భాషా పరిష్కారచర్చలు

### జులై మొదటివారంలో కేంద్రంతో జరుపుటకు 18 గురి రాయబార వర్గం

షిల్లాంగ్, జూన్ 19

అస్సాం భాషా సమస్య పరిష్కార చర్చలకయి జూలై మొదటి వారంలో 18 గురితో కూడిన ఒక రాయబారవర్గం న్యూఢిల్లీకి వెళుతుందట. ఈ రాయబారవర్గం ఢిల్లీలో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను, దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని, యితర అగ్రనాయకులను కలుస్తుంది, కచార్ జిల్లా సంగ్రామ పరిషత్తు గత రాత్రి అత్యవసర సమావేశం జరిపి ఈ నిర్ణయం చేసింది. రాయబార వర్గానికి పశ్చిమ బెంగాల్ స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎన్. సి. ఛటర్జి నాయకత్వం వహిస్తాడట.

### పదివేలమంది ప్రదర్శనలు

సత్యాగ్రహం ప్రారంభించబడి 30 రోజులైంది. సత్యాగ్రహ ప్రారంభ దినాన్ని పురస్కరించుకొని చాదాపు 10 వేలమంది వీధులగుండా ప్రదర్శనలు జరిపారు.

## విమానాల ప్రయాణ రేట్లు పెచ్చింపు

### స్వదేశంతో నిత్యప్రయాణాలకు మాత్రమే

లోయాబత్తూర్, జూన్ 19

ఈ సంవత్సరం అక్టోబర్ నుండి స్వదేశంలో విమానాల ప్రయాణపు చార్జీలు పెంచబడుతవని కేంద్ర మంత్రి డాక్టరు సుబ్బరాయన్ తెలిపారు. వైకౌంటు చార్జీలందు పదిశాతం డకోటా చార్జీలందు ఐదు శాతం ఈ హెచ్చింపు జరుగుతుంది.

(మొదటి పేజి తరువాయి)

ప్రజలందరికి సుఖసంతోషాలను సిరిసంపదలను సమకూర్చడానికి రాజకీయ స్వాతంత్ర్యం ఒకసాధనం మాత్రమేనని నిరక్షరాస్యత దారిద్ర్య నిర్మూలనకై తమపూర్వ ఉత్సాహం పట్టుదలతో కృషిచేయకపోయినట్లయితే మన ఆశలన్నీ అడియాశలుగా మేమి గిలిపోగలవని ముఖ్యమంత్రి తెలిపారు. కులతత్వ ఖాపాతత్వాలు నేడు ప్రజలకు త్రబల శత్రువులుగా ఉన్నాయని వీనిని మనం నిరోధించకపోతే దేశప్రగతికి ఇవి అడ్డంకులు కాగలవని అన్నారు వీరు.

త్రివర్ణ పతాకం మనం సాధించిన విజయాలకు మనం నిర్మించుకొంటున్న కలలకు చిహ్నమని భవిష్యదభివృద్ధికై గట్టికృషి చేయాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.


సెంట్రల్ రైల్వే

టెండరు నోటీసు

సికింద్రాబాదులోని జనరల్ ఆఫీసు ఆవరణలో 1-9-1961 ను